KLVA 102 M 321

ప్రజాపంథా

సి.పి.ఐ (ఎం.ఎల్) - న్యూడెమోక్రసీ పక్షపత్రిక

సంపుటి : 30 | సంచిక : 12 | 1.1.2014 | పేజీలు : 12 | ప్రచురణస్థలం : హైదరాబాద్ | వెల : 10/-

1914-2013

కమ్యూనిస్టు ఉద్యమ దిగ్గజం, ప్రజా ఉద్యమ నేత

కామ్రేడ్ మాదాల నారాయణస్వామి

విప్లవ స్ఫూర్తితో ముందుకు సాగుదాం

గుంటూరు సంతాపసభలో ఎం.ఎన్.ఎస్‌పై పుస్తక ఆవిష్కరణ

హైదరాబాద్ సంతాపసభలో ప్రసంగిస్తున్న ప్రముఖ సంపాదకులు సతీష్‌చందర్

ఒంగోలు సంతాపసభలో మాదాల నారాయణస్వామిగారి ఫోటో క్యాలెండర్ ఆవిష్కరణ



చంద్రపుల్లారెడ్డి, ఉల్లిగడ్డల వీరన్నతో

కామ్రేడ్ పైలా వాసుదేవరావుతో

ప్రజాకవి కాళోజీతో

కామ్రేడ్ టాన్యాతో

కామ్రేడ్ చిట్టిపాటి, రైతులతో



కామ్రేడ్ తొండేపు బుచ్చయ్య, రైతులతో



జీవిత సహచరి సులోచనతో ...

గుంటూరులో కామ్రేడ్ మాదాల నారాయణస్వామికి విప్లవ నీరాజనం

రాజీలేని పీడిత వర్గ పోరాట యోధుడూ, ఆదర్శ కమ్యూనిస్టు, 3 తరాల వారధి, 3 విప్లవ పోరాటాల ప్రత్యక్షసాక్షి, 3 దశాబ్దాల వర్గ పోరాటాల ప్రతిధ్వని, "ప్రజాపంథా" సంపాదకుడు, సి.పి.ఐ. (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ శాశ్విత ఆహ్వానితులూ అయిన కామ్రేడ్ మాదాల నారాయణస్వామి (99 సం॥ల 9 నెలల 26 రోజులు)గారు 9.12.2013న గుంటూరులో మరణించారు. ఆయన స్మృతిలో భాగంగా 2013 డిసెంబరు మాసమంతా రాష్ట్రమంతా సంతాపసభలు, సమావేశాలు, ప్రదర్శనలు జరుపమని, పార్టీ పతాకాలు అవనతం చేయమని న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. ఈ పిలుపులో భాగంగా 20.12/2013న గుంటూరులోనూ, 22.12.2013న హైద్రాబాద్‌లోనూ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సభలు జరపాలని నిర్ణయించింది. వేలాది కరపత్రాలు. రెండు రకాల వాల్ పోస్టర్స్ ముద్రించి జిల్లా కమిటీలకి పంపింది.

సంతాపసభ

సి.పి.ఐ. (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ చిట్టిపాటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సంతాపసభలో ముందుగా కా॥ ఎం.ఎన్.ఎస్. గారి చిత్రపటానికి వేదికపై గల నాయకులు, కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి జోహార్లర్పించారు. ఈ సందర్భంగా ముద్రించిన "కామ్రేడ్ మాదాల నారాయణస్వామి రచనలు - ప్రసంగాలు" అనే పుస్తకంతో పాటు ఎం.ఎన్.ఎస్.గారి ఫోటో క్యాలెండర్‌ను పార్టీ కేంద్ర కమిటీ సభ్యురాలు కామ్రేడ్స్ పి. టాన్యా, ఎస్.వి.లు ఆవిష్కరించారు.

సి.పి.ఐ. (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కా॥ వి. కృష్ణయ్య మాట్లాడుతూ నారాయణస్వామి జీవితం మొత్తం భారత కమ్యూనిస్టు ఉద్యమంతో సమానమైనదన్నారు. భూమి సమస్య పరిష్కారానికి, దళితులకు, పేదలకు రక్షణగా ఆయన సాగించిన కృషి నేటి తరానికి ఎంతో ఆదర్శమైనదన్నారు. పునాది వర్గాల ప్రజల సమస్యల్ని పట్టించుకోకుండా భారత విప్లవాన్ని ముందుకు తీసుకెళ్ళలేమన్నారు. సీపీఐ (ఎం) తరపున నారాయణస్వామికి జోహార్లర్పించారు.

కా॥ గుర్రం విజయ్‌కుమార్ మాట్లాడుతూ, నారాయణస్వామి జీవితం ఎన్నెన్నో అనుభవాల గనిగా అభివర్ణించారు. తుమ్మల పాలెం రాజకీయ తరగతుల్లో పాల్గొన్న నేతగా ఆయన అనేకానేక ఉద్యమాలతో ప్రత్యక్షంగా పాల్గొని నాయకత్వం వహించాడన్నారు. విప్లవకారుల ఐక్యత నేటి తక్షణావసరంగా పేర్కొంటూ, అందుకు నారాయణస్వామి జీవితం నుండి ప్రతి ఒక్కరూ స్ఫూర్తి పొందాల్సిన అవసరం వుందన్నారు.

సి.పి.ఐ. (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యురాలు కా॥ టాన్యా మాట్లాడుతూ ఎం.ఎన్.ఎస్.గారి జీవితమంతా పేదల పక్షాన, దళితుల పక్షాన్నే నిలిచిందన్నారు. అందరి గుండె లబ్‌డబ్ అని కొట్టుకుంటే ఎం.ఎన్.ఎస్.గారి గుండె "భూమి - పేదలు" అని కొట్టుకునేదని శ్లాఘించారు. భూమి సమస్య పరిష్కారం గాకుండా వ్యవసాయక విప్లవం ముందుకెళ్ళలేదనే వాస్తవాన్ని ఎం.ఎన్.ఎస్. నిరంతరం చెబుతుండేవారన్నారు. రివిజనిజం ఏ రూపంలో వున్నా, దాన్ని ద్వేషించే ఎం.ఎన్.ఎస్.గారు నిరంతరం భారత విప్లవ సాధన కోసం పరితపించే ఒక మహోన్నత నాయకుడన్నారు. ఆయన కలలుగన్న నూతన ప్రజాతంత్ర విప్లవానికి సి.పి.ఐ. (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కట్టుబడి కృషి సాగిస్తున్నదని పునరుద్ఘాటించారు.



నల్లమల రైతు సంఘం నాయకులు డాక్టర్ కొల్లా రాజమోహన్ మాట్లాడుతూ, నారాయణస్వామి, కొల్లా వెంకయ్య తదితర నాయకులు గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో సాగించిన అనేకానేక పోరాటాలను నేటితరం స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. రైతాంగ సమస్యల పరిష్కారానికి, భూమి సమస్య పరిష్కారానికి ఎం.ఎన్.ఎస్ చేసిన పోరాటం ఆదర్శ ప్రాయమైనదన్నారు.

మార్క్సిస్టు - లెనినిస్టు కమిటీ నాయకులు కా॥ కొల్లిపర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భూమి సమస్య కోసం ఎం.ఎన్.ఎస్. గారి సాగించిన ఉద్యమాన్ని ఈనాడూ మరింత పట్టుదలతో ముందుకు తీసుకెళ్ళాలన్నారు. పేద ప్రజల నాయకుడిగా నారాయణస్వామి జీవితాంతం ఉండిపోవడం గొప్పదన్నారు.

సి.పి.ఐ. (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జనశక్తి రాష్ట్ర నాయకులు కా॥ అమర్ మాట్లాడుతూ మూడు విప్లవాల వారధిగా కా॥ ఎం.ఎన్.ఎస్.ను అభివర్ణించారు. జీవితాంతం ప్రజల కోసం పోరాడిన విప్లవ యోధుడి మరణం నుండి విప్లవోద్యమం ఎన్నెన్నో గుణపాఠాలను తీసుకోవాలన్నారు. సిద్ధాంతం ఒక్కటైనా ఆచరణలో కమ్యూనిస్టు విప్లవ సంస్థలు రకరకాలుగా కొనసాగుతున్నా వాటన్నిటి మధ్య తగిన సమన్వయం, ఐక్య కార్యక్రమాలు ఉండాల్సిన అవసరం వుందన్నారు. రాజ్యాన్ని అంచెనా వేసే విషయంలో, విప్లవ స్వభావాన్ని అంచెనా వేసే విషయంలో అంగీకారమున్న సంస్థలన్నీ ఐక్యం కావాల్సిందిగా ఆయన కోరారు.

ఇఫ్టూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కా॥ ఎస్.కె. ముక్తార్ పాష మాట్లాడుతూ. ప్రజల కోసం. విప్లవం కోసం జీవించిన ఎం.ఎన్.ఎస్. గారి జీవితం నుండి ప్రతి కార్యకర్తా, నాయకుడు నేర్చుకోవాల్సింది ఉందన్నారు. మితవాద, అతివాదాలకు వ్యతిరేకంగా పోరాడుతూనే ప్రతిఘటనా పోరాటాన్ని ముందుకు తీసుకెళ్ళాలని కోరారు.

"అరుణోదయ" అధ్యక్షురాలు కా॥ విమల మాట్లాడుతూ కా॥ ఎం.ఎన్.ఎస్. గారి జీవితం నుండి విప్లవ శ్రేణులు, ప్రజలు, స్ఫూర్తి పొందాలంటూ అమర్ రాసిన "జైబోలో మాదాలకు" అనే పాటను పాడారు.



కా॥ ఎం.ఎన్.ఎస్. భవన్ ను ప్రజా పోరాటాల సమన్వయ కేంద్రంగా వినియోగించండి

కామ్రేడ్ టాన్యా పిలుపు

అరండల్‌పేట 10/3లో వున్న న్యూడెమోక్రసీ గుంటూరు జిల్లా కార్యాలయానికి "కామ్రేడ్ ఎం.ఎన్.ఎస్. భవన్" పేరు పెట్టి, పునర్నిర్మాణం చేయాలని న్యూడెమోక్రసీ గుంటూరు జిల్లా కమిటీ 14.12.2013న నిర్ణయించింది. ఆ నిర్ణయం అమలులో భాగంగా 20.12.2013న ఉదయం 10.30 ని॥కి సి.పి.ఐ. (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యురాలు కా॥ పి. టాన్యా కా॥ ఎం.ఎన్.ఎస్. భవన్‌ను ఓపెన్ చేశారు. ఈ సందర్భంగా కా॥ టాన్యా మాట్లాడుతూ "రాయల వర్గీయులు రాష్ట్రంలో పార్టీ ఆఫీసుల్ని విశ్రాంతి, కులాసా కబుర్ల కేంద్రాలుగా మార్చారు. ఈ సంస్కృతి నుండి బయటపడాలి. 80 దశకంలోవలె ప్రజాపోరాటాల సమన్వయ కేంద్రంగా నడపాలని కోరారు. న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు కా॥ చిట్టిపాటి మాట్లాడుతూ ఒంగోలు జిల్లా కార్యాలయాన్ని "కా॥ ఎం.ఎన్.ఎస్. స్మారక భవనం"గా నామకరణం చేయాలని నిర్ణయించామని గుంటూరు జిల్లా కార్యాలయానికి కా॥ ఎం.ఎన్.ఎస్. పేరు పెట్టడాన్ని అభినందించారు. ఈ కర్యాక్రమానికి న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యులు, కా॥ ఎం.ఎన్.ఎస్. గారి సంస్మరణ సభకు వచ్చినవారు సుమారు 500 మంది హాజరయ్యారు.



ఐదు రాష్ట్రాలలో ఎన్నికల ఫలితాలు వెల్లడిస్తున్న సంకేతాలు

ఈ నెల మొదటివారంలో ఢిల్లీ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్. మిజోరాంలలో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. వీటిని మినీ సార్వత్రిక ఎన్నికలుగా రాజకీయ విశ్లేషకులు అభివర్ణించారు. ఈ ఎన్నికల ఫలితాలు వచ్చే సాధారణ ఎన్నికల ఫలితాలకు నమూనాలుగా వుంటాయని అంచనాలు వేశారు. భారతీయ జనతా పార్టీ నాయకులు కాబోయే తమ ప్రధానిగా మోడీని ప్రకటించి ప్రచారం చేసుకున్నారు. తమ ప్రధాని అభ్యర్థిగా రాహుల్ గాంధీయని కాంగ్రెసు పరోక్షంగా ప్రచారానికి పూనుకున్నది. మోడి ప్రచారంచేస్తే తమకు బ్రహ్మాండమైన విజయాలు వస్తాయని భాజపా అంచనా గట్టింది. రాహుల్‌గాంధీ ప్రచారం సాగిస్తే తమకు అఖండ విజయాలు లభిస్తాయని కాంగ్రెసు కూడా కలలు కన్నది. ఈ రెండు పార్టీల అంచనాలు విఫలమైనాయి. కాంగ్రెసు, బి.జె.పి.ల అంచెనాలకు భిన్నంగా ఫలితాలు వచ్చాయి.ఒక్క రాజస్థాన్‌లో మాత్రమే బి.జె.పి. అదనంగా ఈ ఎన్నికల్లో గెలిచింది: ఛత్తీస్‌గడ్‌లో బొటాబొటీ మెజారిటీతో తిరిగి అధికారానికి రాగలిగింది. ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ సంచలనాత్మక విజయాన్ని సాధించింది. ఎన్నికల ఫలితాలు ఈ విధంగా రావటానికి కారణాలేమిటి?

రెండుసార్లు వరుసగా అధికారానికి వచ్చిన యు.పి.ఎ. ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా సామ్రాజ్యవాద అనుకూల నూతన ఆర్థిక విధానాలను అమలు చేస్తున్నది. ఈ విధానాలను యు.పి.ఎ.-2 మరింత మూర్ఖంగా అమలు చేస్తూ వచ్చింది. బహళ జాతిసంస్థలకు వూడిగం చేయటాన్ని మరింత తీవ్రతరం చేసింది. సామ్రాజ్య వాదులకూ, బహుళజాతి సంస్థలకూ,దేశీయ బడా పారిక్రామిక వేత్తలకూ అనుమతులూ, కాంట్రుక్టులూ మంజూరు చేసే క్రమంలో కొందరు మంత్రులు అవినీతికి పాల్పడ్డారు. ఈక్రమంలో ప్రధాన మంత్రితో సహా కేంద్ర. రాష్ట్రమంత్రులు అవినీతి కుంభకోణాల్లో యిరుక్కున్నారు. ఈ కుంభకోణాలు వందల కోట్ల స్థాయి నుండి వేలు. లక్షల కోట్ల స్థాయికి చేరుకున్నాయి యు.పి.ఎ.పాలనలో ఆదర్శ్. కామన్‌వెల్త్. 2 జి స్పెక్ట్రం. ఇస్రో. కోల్‌గేట్ తదితర అనేక కుంభకోణాలు దేశాన్ని కుదిపి వేశాయి. ప్రభుత్వ సంస్థ "కాగ్" ఈ కుంభకోణాల్ని వరుసగా తప్పుపడుతూ వస్తున్నది. ప్రభుత్వం, బహుళజాతి సంస్థలూ, బడా పారిశ్రామిక వేత్తలూ, రాజకీయ నాయకులూ చేసుకుంటున్న రహస్య ఒప్పందాలకు మీడియాలో వున్న కొందరు వ్యక్తులు సంధానకర్తలుగా వ్యవహరించిన తీరు కూడా బయటపడ్డాయి. కామన్‌వెల్త్ క్రీడల సందర్భంగా అవసరమైన నిర్మాణాలు చేపట్టకుండా, చేపట్టిన నిర్మాణాలు కూడా అస్తు-బిస్తుగా పూర్తి చేసి క్రీడా మంత్రులూ, అధికారులూ కేంద్రం నుండి రాష్ట్రస్థాయి దాకా వందల కోట్లు దండు కున్నారు.

యు.పి.ఎ.హయాంలో జరిగిన అన్ని కుంభకోణాల్లోకెల్లా 2 జి. స్పెక్ట్రం అతి పెద్దది. ఇందులో లక్షా 76 వేల కోట్లు అవినీతి జరిగింది. దీనికి డి.యం.కె. మంత్రి రాజాను బలిపశువును చేసి కాంగ్రెసు మంత్రులు బయట పడాలనుకున్నారు. అతన్ని కటకటాల వెనక్కి పంపించారు. కాని కథ అడ్డం తిరిగింది. రాజా తాను ప్రధాన మంత్రి, ఆర్థిక మంత్రి చిదంబరం వగైరాల ఆజ్ఞల ప్రకారమే ఈ ఒప్పందం కుదుర్చుకున్నానని బయట పెట్టాడు. దీనిపై విచారణను న్యాయబద్ధంగా జరపకుండా ప్రభుత్వం అనేక అడ్డంకులు పెట్టింది. చివరికి పి.సి.చాకో నాయకత్వాన 30 మంది సభ్యులతో కూడిని ఒక జె.పి.సి.ని పార్లమెంటు నియమించింది. దీని దర్యాప్తు అనేక మలుపులు తిరుగుతూ జరిగింది. అంతిమంగా జె.పి.సి.లోని మెజారిటీ ముసాయిదాను తిరస్కరించింది. అయినా రకరకాల జిమ్మిక్కులు చేసి చాకో నాయకత్వాన కమిటీలోకి కొందర్ని అదనంగా చేర్చుకొని, కొందర్ని సమావేశానికి రాకుండా చేసి కొత్త నివేదికను మెజారిటీ ఆమోదించినట్లు చేసుకున్నారు. బొగ్గు కుంభకోణంలో కూడా ప్రధాన మంత్రి వున్నాడని పార్లమెం టులోని ప్రతిపక్షాలన్నీ కోడై కూశాయి. అయినా యు.పి.ఎ-2 లెక్కచేయలేదు. ఈ కుంభకోణాల నేపధ్యంలోనే అన్నా హజారే నాయకత్వాన అవినీతి వ్యతిరేక వుద్యమం వుప్పెనలా బయలు దేరింది.

ఇలాంటి కుంభకోణాల్ని విచారించటానికి జనలోక్‌పాల్ బిల్లు తేవాలని పార్లమెంటుపై వత్తిడి తేవటానికి ఒక పెద్ద వుద్యమం ఢిల్లీలో సాగింది. రాష్ట్రాల్లో కూడా ప్రతిపక్షంలో వున్న పార్టీలు దీనికి మద్దతుగా వుద్యమాల్లో వివిధ రూపాల్లో పాల్గొన్నాయి. ఇదిలా వుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక ఆర్థిక మండళ్ళ కొరకూ, కోస్టల్ కారిడార్‌ల కొరకు లక్షల ఎకరాల భూములు సామ్రాజ్యవాదుల పరిశ్రమల కొరకు కేటాయిస్తున్నాయి. ఆవిధంగా పేదరైతుల భవిష్యత్తును అంధకారం చేస్తున్నారు. పబ్లిక్ రంగ పరిశ్రమల్ని కూడా వాళ్ళకు ధారాదత్తం చేస్తున్నారు. జాతీయం చేసిన బ్యాంకులను సామ్రాజ్యవాదులకు అప్పగిస్తున్నారు. చివరికి చిల్లర వర్తక రంగంలోకి కూడా బహుళజాతి సంస్థలకు ప్రవేశం కల్పిస్తున్నారు. ఆవిధంగా కోట్లాది చిల్లర వర్తకుల జీవనాన్ని ధ్వంసం చేస్తున్నారు. వ్యవసాయం రైతన్నకు తలకు మించిన భారంగా తయారైంది. వ్యవసాయానికి పెట్టుబడుల భారాలు రోజు రోజుకూ పెరిగి పోతున్నాయి. కాని రైతులకు గిట్టుబాటు ధరలు మాత్రం వుండటం లేదు. వరికి, గోధమకూ అసలే గిట్టుబాటు ధరలు లేవు. పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలు ఎపుడు ఎంత పెరుగుతందో, ఎందుకు పెరుగుతుందో తెలియని పరిస్తితి. దున్నుకోడానికి భూమి లభించటం లేదు. ప్రాజెక్టులకిందా. గనుల క్రిందా లక్షల ఎకరాల భూములు ప్రజల నుండి చేజారి పోతున్నాయి. లక్షలమంది నిరాశ్రయులవుతున్నారు. ప్రజలకు భూములు యిస్తామని వాగ్దానాలు చేస్తున్నారేగాని భూములు యివ్వటంలేదు: అదే సమయంలో ప్రజల దగ్గర ముఖ్యంగా పేదలూ, దళితులూ, ఆదివాసీల నుండి వున్న భూముల్ని సైతం ప్రభుత్వావసరాల పేరిట లాగేసుకుంటున్నారు. వుప్పూ, పప్పూ, గ్యాస్ లాంటి నిత్యావసర వస్తువుల ధరలు చక్కలంటుతుంటే ఢిల్లీ లాంటి మహానగరాల్లో శుభ్రమైన గాలీ, నీరూ కూడా దొరకని పరిస్థితి.

ఇలాంటి పరిస్థితుల నుండి ప్రజల దృష్టిని మరలించటానికి రాబోవు సార్వత్రిక ఎన్నికల్ని దృష్టిలో పెట్టుకొని యు.పి.ఎ. ప్రభుత్వం మరోసారి భూసంస్కరణల చట్టం ముసాయిదాను ముందుకు తెచ్చింది. భూసేకరణ చట్టం చేసింది. ఈచట్టం లక్ష్యం భూమిని సేకరించి పేదలకు పంచటానికి కాదు. పారిశ్రామిక వేత్తలకు సత్వరమే అవసరమైన భూమిని అందుబాటులోకి తీసుకరావటమే దీని లక్ష్యం. ఇవి కాకుండా రాష్ట్రాల్లో కూడా ప్రభుత్వాలు కొన్ని 'సంక్షేమ' చట్టాలు చేస్తున్నాయి. తద్వారా తమ అవినీతి పాలనకు మేలిముసుగులు తొడగాలని, ఎన్నికల్లో గెలవాలని ఆశిస్తున్నాయి. ఈనేపధ్యంలోనే ఇటీవల ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగాయి.

రాజస్థాన్‌లో పది సంవత్సరాల అనంతరం తిరిగి బి.జె.పి. అధికారానికి వచ్చింది. ఇక్కడ బి.జె.పి. గెలుపుకు ప్రధాన కారణం పాజిటివ్ వోటు కాదు, నెగెటివ్ వోటు మాత్రమే. కేంద్రప్రభుత్వపు భారీ అవినీతి,లంచగొండితనం,అధిక ధరలు వగైరాల ప్రభావం ఈ రాష్ట్ర ప్రజలపై బాగా పనిచేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు సమీస్తుండగా అదరాబదరా కొన్ని సంక్షేమ చర్యలు తీసుకున్నది. అయినా కేంద్రప్రభుత్వపు అవినీతి, ధరల పెంపు, వగైరాల ముందు ఈ సంక్షేమ చర్యలు వెలవెల బోయాయి. యు.పి.ఎ.వ్యతిరేకతలు రాజస్థాన్‌లో బి.జె.పి.గెలుపుకు బాగా తోడ్పడ్డాయి. కొద్దిగా మోడీ ప్రచారం కూడా యిక్కడ బి.జె.పి. గెలుపుకు తోడ్పడింది. కాంగ్రెసుకు ఈ రాష్ట్రంలో మరో ప్రత్యామ్నాయం లేదు. ప్రత్యా మ్నాయం యిక్కడ బి.జె.పి.మాత్రమే. అందువల్ల ప్రజలు బి.జె.పి.ని యిక్కడ గెలిపించారు. విధానాల పరంగా బి.జె.పి.కీ కాంగ్రెసుకూ మౌలిక తేడా లేదు. అందువల్ల ఈ రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెసు విధానాల్ని తిరస్కరించి బి.జె.పి.విధానాలకు వోట్లు వేశారని భావించ కూడదు.

మధ్యప్రదేశ్‌లో బి.జె.పి. తిరిగి అధికారానికి వచ్చింది. ఇక్కడ అధికారంలో వున్న శివరాజ్‌సింగ్ చౌహాన్ ప్రభుత్వం ప్రజాసమస్యలు పరిష్కరించటంలో కొంత శ్రద్ధపెట్టి కృషి చేసింది. ఇతడు మోడికి అంత అనుకూలం కాదు. బి.జె.పి. రాష్ట్ర ప్రభుత్వానికి భిన్నంగా యు.పి.ఎ.ప్రభుత్వంగానీ, రాష్ట్ర కాంగ్రెసు నాయకులు గానీ ఏమీ చేయలేక పోయారు. యు.పి.ఎ.ప్రభుత్వ వ్యతిరేకతను యిక్కడ మరోపార్టీ వుపయోగించుకునే పరిస్థితి లేనందువల్ల ఆ పరిస్థితిని భారతీయ జనతా పార్టీ వుపయోగించుకున్నది: యిక్కడ విజయం సంపాదించుకున్నది.

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో అక్కడి ప్రభుత్వం అక్కడ మావోయిస్టుల్ని అణచడానికి నిర్బంధంతో పాటు అనేక 'సంక్షేమ' పథకాలు ప్రవేపెట్టింది. ఈ పథకాలకు యు.పి.ఎ.కూడా విరివిగా తోడ్పడింది. ఇక్కడి గనులను బహుళజాతి సంస్థలకూ, బడా పారిశ్రామికాధిపతులకూ దోచి పెట్టటానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తమ వంతు పాత్ర వహించాయి. మావోయిస్టుల చేతిలో కాంగ్రెసు నాయకులు మరణించినపుడు ఆ సానుభూతిని వుపయోగించు కోటానికి కాంగ్రెసు నాయకులు అనేక ప్రయత్నాలు చేశారు. అయినా కేంద్రంలో యు.పి.ఎ.పట్ల ప్రజల్లో ఏర్పడిన వ్యతిరేకత వల్ల యిక్కడ కాంగ్రెసు కొంత నష్ట పోయింది. అయినా యితర రాష్ట్రాల్తో పోల్చితే కాంగ్రెసు యిక్కడ బి.జె.పి.కి గట్టి పోటీ యివ్వగలిగింది. కొద్ది తేడాతో ఓటమి పాలైంది. మొత్తంగా చూస్తే రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లో బి.జె.పి. గెల్చింది. గతంలో వున్న మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గడ్‌లను నిలుపుకున్నది. అదనంగా రాజస్థాన్‌ను గెల్చుకున్నది. ఈ మూడు రాష్ట్రాలు సాంప్రదాయకంగా బి.జె.పి.కి బలమైన కేంద్రాలు. అవి పరస్పరం చేతులు మారడం కూడా ఆనవాయితీగా వస్తున్నవే. అయితే యిక్కడ మొత్తంగా చూస్తే కాంగ్రేసేతర పోకడ కన్పించింది.

మిజోరాంలో కాంగ్రెసు తిరిగి అధికారానికి రాగలిగింది

ఈ ఎన్నికల్లో కాంగ్రెసుకు గట్టిదెబ్బ దేశరాజధాని ఢిల్లీ ఎన్నికల్లో తగిలింది. 15 సంవత్సరాలుగా కాంగ్రెసుకు కంచుకోటగా ఢిల్లీ వుంటూ వస్తున్నది. యు.పి.ఎ.కు వ్యతిరేక అంశాలన్నీ యిక్కడ కాంగ్రెసే తరులకు తోడ్పడ్డాయి. బి.జె.పి. యిక్కడ అతి పెద్ద పార్టీగా సీట్లు తెచ్చుకోడానికి తోడ్పడ్డాయి. అయితే ఈ అంశాలు ఎక్కువగా కొత్తగా పుట్టిన ఆమ్ ఆద్మీ పార్టీ (ఎఎపి)కి తోడ్పడ్డాయి. ఇది శూన్యం నుండి రెండవ స్థానానికి వచ్చింది. 70 స్థానాలకుగాను 28 స్థానాలు గెల్చింది. గత చరిత్రగానీ, పేరు ప్రతిష్టలున్న నాయకులుగానీ లేకుండా కాంగ్రెసు ఓట్లను పొందిన పార్టీ యిది. అయితే యింత పెద్ద విజయం సాధించగలగడానికి గల కారణాలేమిటి?

దేశ పార్లమెంటులో అవినీతి పరులు, గూండాలూ, శత కోటీశ్వరుల సంఖ్య రాను,రాను అన్ని పాలక వర్గ పార్టీల్లో పెరుగతూనే వున్నది. దీనితో ప్రధాన మంత్రితోసహా కేంద్రమంత్రి వర్గమంతా అవినీతిమయమై పోయింది. దీపం వుండగానే యిల్లు సర్దుకోవాలన్నట్లు మంత్రి పదవి లభించిన దగ్గరనుండీ రెండు చేతుల్తో సంపాదించటం మొదలు పెడుతున్నారు. డి.యం.కె. మంత్రిని వుపయోగించుకొని ప్రధాన మంత్రితోసహా కాంగ్రెసు మంత్రులంతా సంపాదనకు దిగారు. లక్షల కోట్ల కుంభకోణాలు మొదలయ్యాయి. వీటికి వ్యతరేకంగా అన్నా హజారే వుద్యమం చేశారు. యిది దేశ ప్రజల ముఖ్యంగా ఢిల్లీ ప్రజల్లో పెద్ద స్పందన కలిగించింది. ప్రజలు లక్షల్లో కదిలారు. దీని పునాదిపై ఆధారపడి "జన లోక్‌పాల్ బిల్లు" తేవాలనే డిమాండ్ చేస్తూ ప్రజలను పెద్ద ఎత్తున కదిలించారు. ఈ బిల్లు పరిధిలోకి ప్రధాన మంత్రిని కూడా తీసుక రావాలని డిమాండ్ చేశారు. ఇది ఢిల్లీ నగరంలో దావానలంలా వ్యాపించింది. ఇది జరిగిన కొద్ది కాలానికే 'నిర్భయ' ఘటన జరిగింది.

ఈ ఘటనపై ఢిల్లీ ప్రజల స్పందన ఒక వుప్పెనలా సాగింది. వీటి తర్వాత అన్నా హజారే వుద్యమాన్ని రాజకీయ వుద్యమంగా మార్చాలని కేస్రీవాల్ వగైరాలు ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనను అన్నాహజారే వ్యతిరేకించారు. అయినా కేజ్రివాల్ తదితరులు ఆమ్ ఆద్మీ పార్టీ పేరిట ఒక నూతన రాజకీయ పార్టీని స్థాపించారు. ఇందులో అనేక స్వచ్ఛంద సంస్థల్లో పనిచేసిన కార్యకర్తలూ, నాయకులూ, అవినీతిని వ్యతిరేకించే శక్తులూ, కొన్ని ప్రజాస్వామిక శక్తులూ వున్నాయి. వీళ్లు అనేక ప్రజాసమస్యలు కూడా తీసుకొని పనిచేశారు. యింటికి 700 లీటర్ల నీళ్ళు సరఫారా చేస్తామనీ, గ్యాస్ సిలిండరు 150 రూపాయలకే సప్లయి చేస్తామనీ, విద్యుత్‌రేట్లను సగానికి తగ్గిస్తామనీ, 500 ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభిస్తామనీ, అనుమతి లేకుండా నిర్మించుకున్న గృహాలను క్రమబద్ధం చేస్తామనీ చెపుతూ మొత్తం 18 అంశాలు ప్రచారం చేశారు.

ఇలాంటి నేపధ్యంలో జరిగిన ఎన్నికల్లో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో 70 సీట్లకుగాను బి.జె.పి.31, కాంగ్రెస్ 8, ఆమ్ ఆద్మీ పార్టీ 28 సీట్లు గెల్చుకున్నాయి. ఆవిధంగా ఢిల్లీలో హంగ్ అసెంబ్లీ ఏర్పడింది. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నాయకుడు కేస్రీవాల్ తమ పార్టీ అధికారం కొరకు ఏ పార్టీతోనూ పొత్తులు పెట్టుకోబోదని స్పష్టంగా

కామ్రేడ్ మావో 120వ జయంత్యుత్సవాల సందర్భంగా

మావోను మరిచారు!

ఆయన వ్యక్తి ఆరాధనకు వ్యతిరేకం. అయితే, ఆయన పేరిట వంద అడుగులకు పైగా భారీ విగ్రహాలు ఏర్పాటవుతాయి. ఆయన వారసత్వ రాజకీయాలకు వ్యతిరేకి. అయితే, తండ్రి పార్టీలో పొలిట్ బ్యూరోలో ఉంటే, కొడుకు రాజ్యాంగ పదవిలో ఉంటారు. ఇలా ... నవ చైనా నిర్మాత మావో జెడాంగ్ బోధించిన ప్రతి మాట, ప్రతి పదం తన రూపును, చూపును కోల్పోయాయి. మారిన అంతర్జాతీయ, ఆర్థిక వాతావరణం దీనికి ఒక కారణంకాగా,

ఒప్పుల కుప్ప ...

"70 శాతం ఒప్పు ... 30 శాతం తప్పు" ... మావోపై కమ్యూనిస్టు అంచనా ఇది. అయితే, ఆయన 120వ జయంతి సందర్భంగా, నిర్వహించిన అధ్యయనంలో మాత్రం ప్రజలు మావోకు పూర్తిస్థాయిలో నీరాజనాలు పలికారు. గురువారం జయంత్యుత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో సోమ, మంగళవారాల్లో ప్రభుత్వ అనుకూల పత్రిక "గ్లోబల్ టైమ్స్" ఈ అధ్యయనం చేసింది. సర్వేలో పాల్గొన్నవారిలో 85 శాతానికిపైగా మావోపై సానుకూలత వ్యక్తం చేశారు. ఆయన సాధించిన విజయాలతో పోల్చితే తప్పులను పెద్దగా పరిగణనలోకి తీసుకోవాల్సిన పని లేదని వారంతా చెప్పారు. ఈ విషయంలో మావోను 6.8 శాతం గట్టిగా సమర్థించగా, 78.3 శాతం మద్దతు ఇచ్చారు. 11.7 శాతం వ్యతిరేకించగా. మూడు శాతం మంది తమ అభిప్రాయం వెల్లడించలేదు.

మళ్లీ పుట్టాడు ..!

[illegible] మూడు దశాబ్దాల [illegible] అయితే మావో జెడాంగ్ మూడు దశాబ్దాల చరిత్రను [illegible]. దేశ ఆర్థికరంగంపై ఆయన ప్రభావం మాత్రం ఆ స్థాయిలోనే కనిపిస్తున్నది ఇప్పుడు ప్రభుత్వం కూడా మావో పుస్తకాలను తిరగేస్తున్నట్లు కనిపిస్తున్నది. యువ నాయకత్వం ప్రభుత్వ, పార్టీ పదవులను కైవసం చేసుకున్న దరిమిలా ... మావోపై పునరాలోచన మొదలయిన సూచనలు కనిపిస్తున్నాయి. నిజానికి, మావో మరణంతో 37 ఏళ్ల క్రితమే ఆయన బోధనలు కనుమరుగయ్యాయి. అయితే ... మావో 120వ జయంతిని గురువారం అధికారికంగా జరిపేందుకు ప్రభుత్వం చేస్తున్న ఏర్పాట్లు చూస్తే ... ఇన్నాళ్లకు తిరిగి కమ్యూనిస్టు అధినేతలకు మావో అక్కర వచ్చినట్టు అనిపిస్తున్నది. అవినీతికి వ్యతిరేకంగా జరిపే పోరు మావోను ఆదర్శంగా తీసుకోనున్నట్టు అధ్యక్షుడు జిజింపింగ్ ప్రకటించడమే దీనికి నిదర్శనం.

ఆయన సూక్తులకు వారసులు పట్టించిన గతి .. గమనమిది ..

మావో హయాంలో ...	అనంతర కాలంలో ...
రాజకీయాలకు పెద్దపీట వేశారు. ఆయుధంపై రాజకీయాలదే పైచెయ్యి కావాలని కోరారు. ప్రభుత్వంలో పార్టీకి నిర్ణాయక పాత్ర కల్పించారు.	అధికారానికి ఇచ్చినంత విలువ రాజకీయాలకు ఇవ్వడం లేదు.
రాజకీయాల్లో కేంద్రీకరణను, పాలనా రంగంలో వికేంద్రీకరణను ఆయన ప్రోత్సహించారు.	రాజకీయాలకు వికేంద్రీకరించే ప్రయత్నం జరుగుతున్న ప్రభుత్వంలోని కొన్ని వర్గాలు ఏక పార్టీ వ్యవస్థపై సమీక్షకు డిమాండ్ చేస్తున్నాయి.
స్వేచ్ఛా వాణిజ్యాన్ని ప్రోత్సహించారు. విదేశీ పెట్టుబడుల్లో సమతూకం సాధించారు. వర్ధమాన దేశాలతోనే ఎక్కువగా లావాదేవీలు నడిపించారు.	అంతర్జాతీయ మార్కెట్‌తో పోటీపడుతున్నారు. దీనికోసం మానవ శ్రమ వనరులపై తక్కువ ఖర్చు చేస్తూ తద్వారా సరుకులను కారుచౌకగా ప్రపంచంపై గుమ్మరిస్తున్నారు. స్వేచ్ఛా వాణిజ్య దశను దాటుకొని ప్రాంతీయ సామ్రాజ్యవాద శక్తిగా ఎదిగారు.
జాతీయ బూర్జువా వర్గం ఏర్పడి బలపడేందుకు దోహదపడ్డారు. ఉత్పత్తి - ప్రయోగం అనే పద్ధతిలో పెద్ద ఎత్తున పారిశ్రామికీకరణ సాధించారు.	బూర్జువా వర్గం జాతీయతత్వాన్ని కోల్పోతోంది. యూరప్ పెట్టుబడులకు 'అద్దెగర్భం'గా మారింది.
ఆదునిక కమ్యూనిజాన్ని బోధించినప్పటికీ, మూలాలను మరవలేదు. ప్రాచీన సాహిత్యాన్ని సంస్కృతిని ... తరగని గనిగా అభివర్ణించారు.	పాశ్చాత్య సంస్కృతికి గేట్లు తెరిచారు. 'ప్రాచీనత్వం'పై మావో భావనని వక్రీకరించి, కన్ఫ్యూషియన్ బోధనలకు ప్రాచుర్యం కల్పిస్తున్నారు.
మత వ్యవహారాల్లో ప్రజలతో సున్నితంగా వ్యవహరించాలని ... ఓపిగ్గా సంభాషించాలని పదేపదే హెచ్చరించారు.	ప్రజల మనోభావాలపై ఉక్కుపాదం మోపారు. ఫలితంగా సరిహద్దుల్లోని ముస్లిం తెగలు, టిబెటన్ బౌద్ధులు తరచూ ఆత్మాహుతి దాడులకు దిగుతున్నారు.
ప్రభుత్వం. ప్రజలకు మరింత అధిక ప్రయోజనాలు కొనసాగాలంటూ. ఆయన తన 'ప్రజాపంథా'ని [illegible]	వేల మంది అధికారులపై అవినీతి ఆరోపణలు వచ్చాయి. సీనియర్ నేతలు కేసుల్లో ఇరుక్కుంటున్నారు. "ప్రజాపంథా"ను పక్కన పెట్టడమే దీనికి కారణమన్న భావన పెరుగుతోంది.
తరాల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించారు అంటే పార్టీ పదవుల్లో యువకులు. మధ్యవయస్కులు. వృద్ధ తరాలకు సమాన ప్రాతినిధ్యం ఉండాలి	ఇప్పుడు అంతటా యువ హవా కనిపిస్తుండగా, ఇంతకు ముందు పూర్తిగా వృద్ధ ముద్రే దర్శనమిచ్చేది.
సామ్రాజ్యవాద దేశాలకు ధీటుగా వర్ధమాన దేశాల్లో బలం పెంచుకునేందుకు ప్రయత్నించింది. జాతీయ కాంక్షను, స్వేచ్ఛను బలపరిచారు.	విదేశాంగ విధానం స్వప్రయోజనాకాంక్షతో నిండిపోయిందన్న విమర్శ ఉంది. చిన్న దేశాలకు అండగా ఉండటం పోయి ... కబళించే దశను చేరింది.
ఇరుగుపొరుగు సరిహద్దులను నిజమైన 'రక్షిత గోడలు'గా భావించారు. అగ్ర దేశాల దాడుల క్రమంలో వర్ధమాన దేశాలకు పెద్దదిక్కుగా నిలిచారు.	భారత్‌లో వేర్పాటువాదాన్ని ప్రోత్సహించడం, టిబెట్‌లో పోటీ మత గురువులను నిలబెట్టడం వంటి ... చర్యలతో ఉపఖండాన్ని నిప్పుల కొలిమిగా మార్చింది. (ఆంధ్రజ్యోతి డిసెంబర్ 26 సౌజన్యంతో)

ప్రకటించాడు.బి.జె.పి. కాంగ్రెస్‌లు రెండూ అవినీతికరమైన పార్టీలే గనుక వాటితో పొత్తు అనే ప్రసక్తే లేదని ప్రకటించాడు. మళ్ళీ ఎన్నికలు వస్తాయేమోననే వూహాగానాలు మొదలైనాయి. ఇంతలోనే అకస్మాత్తుగా కేజ్రీవాల్ బి.జె.పి.నాయకుల్ని కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు కొన్ని షరతులతో కూడిన మద్దత్తు యివ్వమని అడిగాడు. దీనికి బి.జె.పి. తిరస్కరించింది. కాగా కాంగ్రెస్ బేషరతుగా ప్రభుత్వ ఏర్పాటుకు ఆప్‌కు తమ మద్దతు ప్రకటించింది. వెంటనే ఆప్ నాయకత్వం కాంగ్రెస్ మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి సిద్ధపడింది. ఇదొక రాజకీయ అపరిపక్వతతో తీసుకున్న నిర్ణయం. ప్రభుత్వ ఏర్పాటుకు ఢిల్లీ ప్రజల అభిప్రాయాలపై ఆధారపడి నిర్ణయించినట్లు చూపుకోడానికి ఒక విలక్షణమైన ప్రయత్నం చేశాడు. పార్టీలకు వాటి ఎత్తుగడలూ, ఎత్తులూ-పై ఎత్తులూ వుంటాయి. ఇవి ఢిల్లీ ప్రజల అభిప్రాయాలపై ఆధారపడి వుండవు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి సిద్ధపడగానే కాంగ్రెస్ తమది బేషరతుగా అందిస్తున్న మద్దతుగాదని మాటమార్చింది. గతంలో కాంగ్రెసు కేంద్రంలోనూ, రాష్ట్రాల్లోనూ ప్రతిపక్ష పార్టీల ప్రభుత్వాలకు మద్దతునిచ్చినట్లే యిచ్చి మోసగించిన చరిత్ర వుంది. అందువల్ల ఏ ప్రభుత్వపు 15 సంవత్సరాల అవినీతికి వ్యతిరేకంగా ఎన్నికల్లో పోరాడారో వాళ్ళ మద్దతు తీసుకొని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి పూనుకోటం అన్నిరకాలుగా తెలివిమాలిన చర్య. అంతేగాకుండా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వెంటనే "జన లోక్‌పాల్ బిల్లు" తెస్తామనీ, షీలా దీక్షిత్ మంత్రి వర్గాలు గత 15 సంవత్సరాలుగా చేసిన అవినీతికర చర్యలపై విచారణ జరిపిస్తామనీ, 18అంశాల ప్రోగ్రాంను అమలు చేస్తామనీ ప్రకటించాడు. ఇవి వుత్తర కుమార ప్రతిజ్ఞలుగా భావిస్తున్నారు. అరవింద్ కేజ్రీవాల్ నాయకత్వాన ఏర్పడిన ఆప్ ప్రభుత్వం ఆదర్శవాదంతో అధికారానికి వచ్చింది. 18 అంశాల కార్యక్రమాన్ని అమలు చేయటం దానికసాధ్యం. ఆప్ నాయకత్వాన ఏర్పడబోయే ప్రభుత్వం కేవలం ప్రజాతంత్ర శక్తుల్తో కూడిన ప్రభుత్వం కాదు.ఆమ్ ఆద్మీ పార్టీ దేశ,విదేశాల పెట్టుబడిదారుల ఫండ్స్‌తో నడిచే స్వచ్ఛంద సంస్థల నాయకుల మద్దతుతో ఏర్పడిన కలగూర గంప పార్టీ. పార్లమెంటులో కాంగ్రెస్ లేదా బి.జె.పి. అధికారంలో వుండగా ఢిల్లీలో దీని ఆదర్శాల పాలన సాధ్యపడదు. ఇప్పటికే అది కాంగ్రెస్, బి.జె.పి.ల మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పర్చడానికి సిద్ధ పడింది. దీన్నిబట్టి చూస్తే ఇది మౌలికంగా కాంగ్రెస్, బి.జె.పి.లకు భిన్నమయిన పార్టీగా వ్యవహరిస్తుందా? అని సందేహం కలుగుతున్నది. ప్రజల ఆకాంక్షల్ని, పెట్టుబడిగా మార్చుకొని అధికారానికి రావటమే ఆప్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు అర్థమ వుతున్నది. ఇందిరాగాంధీ 'గరీబీ హరావో' నినాదం యిచ్చింది: 20 అంశాల కార్యక్రమం అన్నది, భూసంస్కరణలన్నది. ఓట్లు వేయించుకొని అధికారానికి వచ్చింది. తనుచేసిన వాగ్దానాలు అమలు చేయలేదు. జనతా ప్రభుత్వం ఎన్నో నినాదాలు యిచ్చింది. వాటిని అమలు చేయలేకపోయింది. మన రాష్ట్రంలో యన్.టి.ఆర్.ఎన్నో నినాదాలు యిచ్చాడు. అధికారానికి వచ్చాడు. వాటిని అమలు చేయలేదు. పాలక వర్గ పార్టీలూ, ప్రభుత్వాలూ ప్రజలకు మేలు చేయలేవని రుజువవుతున్నపుడల్లా ఈ బూర్జువా పార్లమెంటరీ వ్యవస్థను కాపాడటానికి కొందరు ఆదర్శవాద నాయకుల్ని ముందుంచుతూ కొత్త వేషాలతో కొత్తకొత్త పార్టీలు పుట్టుకొస్తుంటాయి: అవి ఎన్నో కొత్త,కొత్త వాగ్దానాలు చేస్తాయి. ఈ పార్లమెంటరీ వ్యవస్థ పరిధిలో అధికారానికి వచ్చే ఆప్‌లాంటి పార్టీలు కొత్త నినాదాల్తో అధికారానికి వచ్చి ప్రస్తుత బడాబూర్జువా, బడా భూస్వామ్య వ్యవస్థను కాపాడుటకు పూనుకునేవే తప్ప ప్రజల మౌలిక సమస్యలను పరిష్కరించుటకు పూనుకోవు. ఇది మార్క్సిజం-లెనినిజం రుజువు చేసిన సత్యం. ఇలాంటి కొత్త,కొత్త పార్టీలు పుట్టుకొచ్చి వున్న దోపిడీ వ్యవస్థల్ని ఎలా కాపాడుటకు పూనుకుంటాయో మార్క్స్, ఎంగెల్సులు తాము రచించిన "కమ్యూనిస్టు ప్రణాళిక"లోనే స్పష్టపరిచారు. అందువల్ల ప్రజలు ఆప్ తమ మౌలిక సమస్యల్ని పరిష్కరిస్తుందని ఆశించవలసిన పనిలేదు. అధికారంలో వున్న పార్టీలు ప్రజల్లో అప్రదిష్ట పాలవుతున్నపుడు ఆప్‌లాంటి పార్టీలు పుట్టుకొస్తుంటాయని చరిత్ర నేర్పిన పాఠం మరువకూడదు. ప్రజలు తమ వర్గ పోరాటాల ద్వారానే తమ మౌలిక సమస్యల్ని పరిష్కరించుకోగలుగు తారు. ఆదర్శవాద నినాదాల్తో ముందుకు వచ్చిన ఆప్ ప్రభుత్వం ఏమేరకు తన వాగ్దానాలు అమలు చేస్తే ఆమేరకు ప్రజలూ, ప్రజాతంత్రవాదులూ దాన్ని సమర్థిస్తారు.అదేసందర్భంలో ప్రజల మౌలిక సమస్యల పరిష్కారానికి వర్గపోరాటాలు సాగించటంపై కేంద్రీకరిస్తారు. ఇప్పటికే కాంగ్రెస్ మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్ప ర్చటం ద్వారా ఆప్ తన అసలు రంగును బయట పెట్టుకున్నది.

మొత్తంగా చూస్తే ఐదు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికలు కొందరు భావిస్తున్నట్లు 2014లో జరగనున్న సాధారణ ఎన్నికలకు డ్రెస్‌రిహార్సల్‌లాంటివి కావు. ఢిల్లీ మినహా దాదాపు బి.జె.పి రాష్ట్రాలు బి.జె.పి.కి తిరిగి దక్కాయి. మోడీ ప్రచారంతో బి.జె.పి. లబ్ధి పొందినదీ పెద్దగా లేదు: పెరుగుతున్న మతోన్మాదాన్ని ఇది తెలియజేస్తున్నది. ఈ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పాలన పట్ల ప్రజల్లో పెరుగుతున్న తీవ్ర అసంతృప్తిని తెలియ చేశాయి. ప్రజలు ప్రపంచీకరణా, ప్రైవేటీకరణా, వుదారీకరణల పట్ల ఏర్పడిన తమ అసంతృప్తిని, వాటినే బలపరుస్తూ, అమలు చేస్తున్న ఒక పార్టీకి వ్యతిరేకంగా అలాంటి మరొక పార్టీకే ఓట్లేసి గెలిపిస్తున్నారని ఎన్నికల ఫలితాలు మరొకసారి రుజువు చేస్తున్నాయి. అంతేగాని ఈ విధానాలను పూర్తిగా వ్యతిరేకించే పార్టీలకు ఓట్లేసి గెలిపించటంలేదని తెలియజేస్తున్నాయి. అందువల్ల విప్లవ సంస్థలూ, ప్రజాతంత్ర శక్తులూ ప్రజలు ఏపార్టీకి ఓట్లు వేస్తున్నారూ, ఎవర్ని గెలిపిస్తున్నారని చూడకుండా సామ్రాజ్యవాదులకూ, బడా బూర్జువా-బడా భూస్వాములకూ వ్యతిరేకంగా ప్రజలను వర్గ పోరాటాలకూ, ప్రతిఘటనా పోరాటాలకూ సమీకరించటంపై కేంద్రీకరించాలి.

- చంద్రం

DOHA DEBATES

దోహా రౌండ్ పునఃప్రారంభం, భారత రైతులు పేదల ప్రయోజనాలు గల్లంతు

దోహా రౌండ్ చర్చలను పునఃప్రారంభించే రందిలో ఉన్న [illegible] ప్రభుత్వం 'గేమ్ ఛేంజర్'గా చెప్పుకుంటున్న ఆహార భద్రతా చట్టానికి తానే తూట్లు పొడిచేవైపుగా వ్యవహరించింది. ఇండోనేషియా నగరం బాలిలో 2013 చివరి నెలలో 'దోహా రౌండ్' చర్చలు పునఃప్రారంభం అయ్యాయి. అభివృద్ధి చెందిన దేశాల భారీ వ్యవసాయ సబ్సిడీలను తగ్గించాలన్న డిమాండ్‌తో మూడో ప్రపంచ దేశాలు ఒకటి కావడంతో, పశ్చిమ దేశాలు దోహా రౌండ్ చర్చలను ప్రతిష్టంభనకు గురిచేశాయి. చివరికి అమెరికా, యూరోపియన్ యూనియన్‌ల పంతమే నెగ్గిందని బాలి సమావేశాల పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. వ్యవసాయ వాణిజ్యంపై కేంద్రీకరించిన బాలి సమావేశాల ఆమోదం కోసం ముసాయిదా రూపకల్పనకై అంతకు ముందు జెనీవాలో జోరుగా చర్చలు సాగాయి. అమెరికా, ఐరోపాల ఒత్తిళ్లను ఇముడ్చుకుని రూపొందిన ఒప్పందం వలన భారత ఆహార భద్రతా చట్టం ప్రమాదంలో పడుతుందని సమావేశాలకు ముందు స్వయంగా వాణిజ్య మంత్రి ఆనంద శర్మ ఆందోళన ప్రకటించడం పరిస్థితి తీవ్రతకు ఇండియా లొంగిపోయిందనీ వివిధ స్వచ్ఛంధ సంస్థలతో పాటు రాజ్యసభ ప్రతిపక్ష నాయకులు అరుణ్‌జైట్లీ కూడా తీవ్రంగా విమర్శలు గుప్పించారు.

రైతులు పండించే పంటలకు భారత ప్రభుత్వం ప్రకటించి అమలు చేసే కనీస మద్ధతు ధరలకూ, ఆహార సబ్సిడీలకు ముసాయిదాలో రక్షణ ఏర్పాట్లు చేయనట్లయితే బాలి సమావేశం ఎటువంటి ఒప్పందం కుదరకుండా విఫలం అవుతుందని వాణిజ్య మంత్రి ధనిక దేశాలను సమావేశాలకు ముందు హెచ్చరించారు. కానీ వాస్తవంలో పశ్చిమ దేశాల ఒత్తిడికి భారత ప్రభుత్వం తలొగ్గుతుందని కేంద్ర ప్రభుత్వ మాజీ కార్యదర్శి ఇ.ఎ.ఎస్. శర్మ బహిరంగంగానే విమర్శించారు. ఇండియా కోరుకున్న అంశాలు ముసాయిదాలో లేనప్పటికీ బాలి చర్చలు విఫలం కాకుండా చూడడం అత్యవసరం అని భావిస్తున్నట్లు భారత ప్రతినిధులు చెప్పడంతో ఈ విమర్శ నిజమే అని పలువురు అనుమానించారు. జి 33 (గ్రూపు దేశాల నాయకుడుగా వర్ధమాన దేశాల పరిమిత ఆహార సబ్సిడీలను కాపాడుకోవడానికి, ధనిక దేశాల అలవిమాలిన సబ్సిడీలను రక్షించడానికి దోహా రౌండ్ చర్చల్లో కృషి చేస్తున్నట్లు ఇండియా చెప్పింది. తీరా ఒప్పందం కుదిరే దశలో దేశ రైతుల, ఆహార వినియోగదారుల ప్రయోజనాలను పణంగా పెడుతూ అమెరికా, ఐరోపాల ఒత్తిడికి లొంగిపోయిందని ఇ.ఎ.ఎస్. శర్మ ఘాటుగా విమర్శించారు.

డబ్ల్యూటీవో 9వ మంత్రుల స్ధాయి సమావేశాలు డిసెంబర్ 3 నుండి 6 వరకు బాలిలో జరిగాయి. రెండేళ్లకొకసారి జరిగే ఈ సమావేశాల్లో ఈసారి ఎలాగైనా ఒప్పందం కుదుర్చుకోవాలని ప్రపంచ దేశాలు దృఢంగా భావించాయి. ఒప్పందం ముసాయిదాకు తుదిరూపు ఇవ్వడానికి ముందు జెనీవాలో చర్చలు జరిగాయి. మూడో ప్రపంచ దేశాలు దృఢంగా భావించాయి. ఒప్పందం ముసాయిదాకు తుదిపూపు ఇవ్వడానికి ముందు జెనీవాలో చర్చలు జరిగాయి. మూడో ప్రపంచ దేశాలు తమ రైతులకై ఇస్తున్న వ్యవసాయ, ఆహార సబిస్సడీలపై పరిమితులు విధించాలని అమెరికా. ఐరోపా దేశాలు నిర్ధేశిస్తూవచ్చాయి. తద్వారా తమ వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్ పెంచుకోవడం వారి లక్ష్యం. ఇండియా, ఇండోనేషియా లాంటి దేశాలాంటి దేశాల నేతృత్వంలో మూడో ప్రపంచ దేశాలు అమెరికా, ఈయూల ఒత్తిడిని ప్రతిఘటిస్తున్నట్లు తెలిపాయి. దోహా రౌండ్ చర్చలు 2008 నుండి స్తంభించడానికి ఈ ప్రతిఘటనే ప్రధాన కారణమని విశ్లేషకులు అభ్రిపాయపడ్డారు. భారత వాణిజ్య మంత్రి ఆనంద శర్మ నవంబర్ 19 తేదీన డబ్ల్యూ.టి.ఒ డైరెక్టర్- జనరల్ రాబర్టో అజీవిడోకు ఫోన్ చేసి అభివృద్ధి చెందిన దేశాల ప్రతిపాదనలు ఇండియాకు ఆమోదయోగ్యం కాబోవని స్పష్టం చేశారని ప్రభుత్వ వర్గాల సమాచారం. ముసాయిదా యధాతధంగా ఆమోదంపొందితే మన రైతులు పొందే కనీస మద్దతు ధరలు, 80కోట్లమంది (67) ప్రజానీకానికి లబ్ది చేకూరుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్న జాతీయ ఆహార భద్రతా చట్టం డబ్ల్యూ.టి.ఓకు విరుద్ధం అవుతాయి. ఈ ఆ దృష్ట్యా, ఆహార సబ్సిడీలను, కనీస మద్దతు ధరలను శాశ్వతంగా కాపాడుకునేందుకు వీలైన నిబంధనలను ముసాయిదాలో చేర్చడానికి భారత అధికారులు జెనీవాలో ధనిక దేశాలతో బేరసారాలు సాగించారు. అయితే భారత దేశ డిమాండ్లు పట్టించుకోలేదని ఒప్పందం ద్వారా స్పష్టం అయింది. వ్యవసాయి సబ్సిడీలపై పరిమితుల విధించడాన్ని ఇండియా నేతృత్వంలోని జి 33 (46 దేశాలు ఇందులో సభ్యులు) గ్రూపు వ్యతిరేకిస్తున్నప్పటికీ తదనుగుణమైన నిబధనలకు ముసాయిదాలో చోటు దొరకలేదు. దానితో డబ్ల్యూ.టి.ఒపై నియమించిన కేబినెట్ కమిటీని అత్యవసరంగా సమావేశరచాలని ఆనంద శర్మ కోరారు. ఈ సమావేశంలో ఏమి చర్చించోరోగానీ అతిమంగా పశ్చిమ దేశాల ముసాయిదాకే ఇండియా ఆమోద ముద్ర వేసింది.

జి 33 వేశాల ఆందోళనలను సంతృప్తిపరడానికి' పీస్ క్లాజ్ ' పేరుతో ఓ నిబంధన ప్రవేశ పెట్టారు. కానీ దీనితో ఒనగురే లబ్ది తాత్కాలికమే. 11వ మంత్రుల స్ధాయి సమావేశం వరకు అనగా మరో4 సంవత్సరాల వరకు మద్ధతు ధరలకు ధాన్యం సేకరించే అవకాశం ఇండియాకు ఉంటుంది. డబ్ల్యూ.టి.ఒ పరిమితులను ఏ దేశమైనా అతిక్రమించినా ఏ ఇతర దేశమూ దానికి వ్యతిరేకంగా చర్యలు ప్రారంభించకుండా నిబంధన ఈ క్లాజ్ 'డబ్ల్యూ.టి.ఒ వ్యవసాయ ఒప్పందం,కు మాత్రమే వరితస్తుం. 'సబ్సిడీలు మరియు సరితూగు చర్యలపై డబ్ల్యూ.టి.ఒ ఒప్పదం . కు వర్తించదు. భారత ప్రభుత్వ చట్టాలు. రాజ్య పాలన డబ్ల్యూ.టి. ఓకు లో బదేపనైతే ఇక మన స్వతంత్రం ఎవరిని ఉద్ధరించడానికి? ఇలాంటి ఒప్పందాలను అంగికరించే బదులు అసలు చర్చల నుండే బైటికి రావడం ఉత్తమం అంటున్న ఇ.ఏ.ఎస్ శర్మ సూచన శిరోధార్యం కాదా?పీస్ క్లాజ్ పేరుతో తాత్కాలిక శాంతిన, శాశ్వత అశాంతిని దేశంలో నిపంనే అసమాన ఒప్పందాలను భారత ప్రభత్వం తిరస్కరించాల్సింది పోయి బాలి సమావేశాల్ని సఫలం చేసే బాధ్యత నెత్తిన వేసుకోవడం గరనీయం.

డబ్ల్యూ. టి.ఓ మంత్రుల స్ధాయి సమావేశాల్లో కనీస మద్ధతు ధరల పరిమితని పెంచాలన్న కోరికతో భారత ప్రతినిధులు ప్రతినిధులు సంతృప్తిపడ్డారు. నిజానికి ఇప్పటి మరిమిత 1980లనాటి ప్రపంచ ధరల ఆధారంగా నిర్ణయించినది .ఈ మూడు దశాబ్దాల్లో ప్రపంచ ఆహార ధరలు, ద్రోవ్యోల్బమూ భారీగా పెరిగాయి. కనుక పాత పరిమితులను తాజాకరించడమో లేదా పున:పరిశీలించడమో చేయాలని మనవాళ్లు కోరారు. కానీ అద్యే మార్కెట్‌ను తాము ఆక్రమమించడం ధనిక దేశాల లక్ష్యం. ఈ. యులలో బహుళజాతి వ్యవసాయ కంపెనీలకు భారీగా ముడుతున్న సబ్సిడీలు వాటి వ్యవసాయ ఉత్పత్తులను ప్రపంచ మార్కెల్‌లో గట్టిపోటీదారులుగా నిలబెడుతున్నాయి. అభివృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానం, పెట్టుబడిదారీ ఉత్పత్తి విధాన పద్ధతల వల్ల వారు భారి స్ధాయిలో ఉత్పత్తులు చేయగలరు. కానీ పోటిపడే సామర్ధ్యం వారికి లేదు. ఈ సమస్యను అధిగమించాలంటే రైతులకు, ప్రజలకు ప్రభుత్వ మద్ధతు తప్పనిసరి. ప్రభుత్వ మద్ధతు లేకుడా దేశంలో సబ్సిడీలూ తక్కువే, మెజారిటీ వ్యవసాయదారుల ఉత్పత్తి పద్ధతులూ వెనుకబడినవే. ఫలితంగా ప్రపంచీకరణ యుగంలో పోటీపడే సామర్ధ్యం వారికిలేదు. ఈ సమస్యను అధిగమించాలంటే రైతులకు , ప్రజలకు ప్రభుత్వ మద్ధతు తప్పనిసరి. ప్రభుత్వ మద్ధతు లేకుండా దేశయ మార్కెట్ కూడా మెరుగుపడదు. వ్యవసాయ. ఆహార సబ్సిడీలు ప్రజలు కొనుగొలు శక్తిని ఇతర రంగాల్లో ఉద్దీపింపజేస్తా. పెద్దా. వైద్య రంగాల్లో వినయోగం పెరిగి కుంటుబాల సంతులిత పురోభివృద్ధిని సుసాధ్యం చేయడానికి దోహదపడతాయి. తద్వారా చిన్నా, పెద్దా వ్యాపారులూ లాభ పడతారు. ఈ అంశాలను విస్మరించడం జాతి ప్రయోజనాలను కాంక్షించేవారికి సాధ్యంకాని పని. మన పాలకులకు మాత్రం అది శుభ్రంగా సాధ్యపడింది.

భారత ఆహార భద్రతా చట్టం వలన 82 కోట్ల మంది లబ్ది పొందేదీ నిజమే అయితే అందుకు ప్రభుత్వం కట్టుబడి ఉండదలుచుకుంటటే ఇప్పటి ఆహార ధాన్యాల సేకరణను ప్రభుత్వం స్ధిరంగా కొనసాగించాల్సి ఉంటుంది. ఫోర్బ్స్ పత్రిక అంచనా ప్రకారం జాతీయ ఆహార భద్రతా చట్టం కోసం సంవత్సరానికి 62 మిలియన్ టన్నుల ఆహార ధాన్యాలు ప్రభుత్వం కొనుగోలు చేయాలి. కనీస మద్దతు ధరలను స్ధిరంగా ఇవ్వగలిగితేసే రైతులు ధ్యానం పండించడానికి ప్రోత్సాహం లభిస్తుంది. జాతీయ ఆహార భత్రా చట్టం ద్వారా లిబ్ధిదారులను 44. 5 శాతం నుండి 67 శాతానికి పెంచనున్నరు. కానీ తలసరి ఆహార సరఫరాను మాత్రం 7.9కి.గ్రానుండి 5 కి.గ్రాకు తగ్గిస్తున్నారు. తద్వారా ప్రభుత్వ ఆహార సరఫరా ఇప్పుడున్న 51.3 మిలియన్ టన్నుల నుండి 52 మిలియన్ టన్నులకు మాత్రమే పేరుగుతుంది. అనగా చట్టం ద్వారా కేంద్ర ప్రభుత్వం అదనంగా చేస్తున్న మేలు ఏమీ లేదు. ఈ కాస్త లబ్ది కూడా డబ్ల్యూ .టి.ఓ కు కట్టబెట్టారని రాజ్యసభప్రతిపక్ష నేత అరుణ్ జైట్లీ విమర్శించారు. భారత రైతులకు, పేదలకు ఏది మంచిది అని నిర్ణయించే అదికారం ఇక ఎంతమాత్రం భారత పార్లమెంటు చేతుల్లోలేదు. అది ఇతరదేశాల చేతుల్లోకి వెళ్ళిపోయింది. డబ్ల్యూ.టి.ఓ ఒప్పందం నిర్దేశించిన కరిన నిబంచిన కరిన నిబంధనల వలన మన చట్టాలపై అంతర్జాతీయ స్క్రూటినీ పెరిగిపోతుంది. భారత దేశంలో ప్రజా పంపిణీ నిమిత్తం కొనసాగించే ఆహార నిల్వల పరిణామాలను ఇప్పుడిక బైటి దేశాలు నిర్దేయిస్తాయి అని అరుణ్ జైట్లీ వివరించారు. ఇందుకు ఉదాహరణగా క్లాజ్ 4ను ఆయన ఎత్తిచూపారు. ఈ క్లాజ్ మోసపూరితమైనది. ఇండియాకు వ్యతిరేకంగా ఎక్కుపెట్టబడింది. ఇండియాలో ఎవరిని పేదలుగా పరిగణించాలో, వారికి ఎలాంటి పోషకాలు ఇవ్వాలో. వారికి ఎంతమేరకు ఆహార సబ్సిడీ ఇవ్వాలో కూడా ఈ క్లాజ నిర్దేశిస్తుంది. వీటికి సంబంధించి ఇంకా అనేక అంశాలలో కూడా ఈ క్లాజ్ కలుగజేసుకుంటుంది అని అరుణ్ జైట్లీ తెలిపారు.

క్లాజ్ 6 కూడా ఇలాంటి నిబంధనలనే ఇండియాపై రుద్దుతోంది. దీని ప్రకారం భారత ఆహార నిల్వలను ఏ స్ధాయిలో నిర్వహిస్తున్నదీ ఇతర డబ్ల్యూ.టి.ఓ సభ్యదేశాలు తెలుసుకోగోరితే భారత ప్రభుత్వం తప్పనిసరిగా అందుకు అనుమతి ఇవ్వాలి. కాదనడానికి వీలులేదు. మన ఆహార భద్రతా చట్టం అమలు చేసే విధానంపైన ఇతర దేవాల పెత్తనాన్ని అంగీకరించేది లేదని వాణిజ్య మంత్రి ఆనంద్ శర్మ అదే పనిగా బీరాలు పోయారు. చివరికి సరిగ్గా దానికి విరుద్ధంగా ఉన్న ఒప్పందాన్ని అంగీకరించి వచ్చారు. పైగా ఒప్పందం భారత ఆందోళనలను ఇముడ్చుకుందని, మనం విజయం సాధించామని చెప్పుకున్నారు. భారత దేశం విజయం సాధించిందన్న భారత ప్రభుత్వ వాదన పచ్చిఅబద్ధమని ప్రతిపక్ష నేత అరుణ్ జైట్లీ ఇచ్చిన వివరాలే స్పష్టం చేస్తున్నాయి.

వివిధ పౌర సంస్ధల గ్రూపులు కూడా బాలి ఒప్పందం దేశ వ్యతిరేకం అని స్పష్టం చేశాయి. ఆహార సేకరణ. నిల్వల విషయంలో ఇండియా తన సార్వ భౌమాధికారం కోల్పోయిందని. ఆహార, వ్యవసాయ సబ్సిడీలపై షరతులను ఆఓగించారని వారు విమర్శించారు. అమెరికా ఒత్తిడికి ఇండియా లొంగిపోయింది. జి-33 ప్రతిపాదనలో భాగం కానీ పీస్ క్లాజ్ షరతులకు అంగీకరించింది.అని ఫుడ్ క్యాంపెయిన్ సంస్ధ విమర్శించింది. సబ్సిడీ పరిమితుల గురించి చర్చలు జరిపే ఊబిలోకి ఇండియా పడిపోయింది. భారత దేశంలో ఆకలి, పోషకారలోపం అంశాల ప్రాతిపదికన చర్యలు చేయాల్సిందిపోయి వ్యవసాయంలో మద్దతు ధరలపై పరిమిత విధించడంపై మనవాళ్లు చ్చలను కేంద్రీకరించారు. ఆ విషయంలో మనవాళ్లు ఏమన్నా ప్రతిపాదన చేసినా దానిని డబ్ల్యూ ఓ. ఓ పరిధి నుండి తప్పించడంలో ధనిక దేశాలు విజయం సాధించాయి. ఇండియా విజయం గురించి చెబుతున్న మాటలన్నీ బూటకం అని జీన్ క్యాంపెయిన్ సంస్ధ నేత సుమన్ సహాయ్ విమర్శించారు. మరింత వాణిజ్య సరళీకరణకు వ్యవసాయ రంగాన్ని గురిచేసే విధంగా పీస్ క్లాజ్ కి అంగీకరించే బదులు అసలు స్వేచ్ఛావాణిజ్యాన్నే ఆడిట్ చేయాలని ఇండియా డిమాండ్ చేసి ఉండాల్సింది అని నవధాన్య సంస్ధ నేత ప్రొఫెసర్ వందనా శివ విమర్శించారు.

ప్రపంచ వానిజ్య సంస్ధ కుప్పకూలనుండా నిరోధించడాన్నే బాలి సదస్సు విజయంగా భారత పాలకులు చెబుతున్నారు. కానీ డబ్ల్యూ .టి.ఓ కు అతీతంగా పశ్చిమ దేవాలు ట్రాన్స్ అట్లాంటిక్ ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ మరియు ట్రాడ్స్ అగ్రిమెంట్‌లను కుదుర్చుకున్న సంగతిని ఇండియా విస్మరిస్తోంది. మొదటిది అమెరికా-ఐరోపా దేశాల మధ్యా, రెండవది అమెరికా- జపాన్‌ల మధ్యా కుదిరింది. వీటి ద్వారా ఇండిడాలింటి దేశాలను బెదరగొట్టడంలో అమెరికా, ఐరోపాలు సఫలం అయ్యాయి. ఫలితంగా ప్రపంచ ప్రజల ప్రయోజనాలకు పరమవిరుద్ధమయిన డబ్ల్యూ.టి.ఓ. ను సజీవంగా నిలిపే బాధ్యతను మూడో ప్రపంచ దేశాలే నెత్తిన వేసుకున్న విపరిత పరిస్థితి సాధ్యమయింది.



జనవరి 3, 4, 5 తేదీలలో వరంగల్‌లో జరుగబోయే పీడీయస్‌యు రాష్ట్ర 19వ మహాసభలను విజయవంతం చేయండి!

"అన్ని విద్యాలయాల
ప్రధాన ద్వారాల ముందు రెపరెపలాడే మా ఆలోచన
ఏ విద్యార్థి ఎటువైపు పోవాలో దారి చూపిస్తుంది
సుందర సుస్యందన నందన వనానికి
రక్తంతో రహదారులు వేయండని ప్రబోధిస్తుంది"

విప్లవ విద్యార్థి ఉద్యమ పతాక PDSU. శాస్త్రీయ, దేశీయ, ప్రజాతంత్ర విద్యా సాధనకై త్యాగాల బాట పోసిన సంస్థ PDSU. అణగారిన వర్గాల, కులాల విద్యార్థుల హక్కులకై, సంక్షేమంకై, అందరికీ విద్య, ఉపాధికై పోరాటాలనే ఊపిరిగా చేసుకున్న సంస్థ PDSU. దేశ సరిహద్దులను చెరిపేసిన సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాల చిహ్నం చేగువేరా స్ఫూర్తికి ప్రతిబింబం PDSU. స్వతంత్ర భారత్‌కై ఉరికొయ్యలను ముద్దాడిన యువకిశోరాలు షహీద్ భగత్‌సింగ్, ఆజాద్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల ధీరత్వాన్నీ నిజమైన దేశభక్తిని పుణికి పుచ్చుకున్న సంస్థ PDSU. నక్సల్బరీ, శ్రీకాకుళం. గోదావరిలోయ పోరాటాల ప్రేరణతో అమరులు జార్జిరెడ్డి. జంపాల. శ్రీపాద శ్రీహరి, చేరాలు, కోలా శంకర్, చాంద్ పాష, రమణయ్యలు విప్లవ విద్యార్థి ఉద్యమానికి దశను, దిశను అందించారు. అమరులు మధుసూధన్‌రాజ్, రంగవల్లి, వీరన్నల వంటి విప్లవ రత్నాలను అందించిన సంస్థ PDSU. నాలుగు దశాబ్దాల విప్లవ ప్రస్థానాన్ని పూర్తి చేసుకోబోతున్న PDSU తన 19వ రాష్ట్ర మహాసభను 2014 జనవరి 3, 4, 5 తేదీలలో పోరుగడ్డ వరంగల్‌లో జరుపుకోబోతున్నది.

కేంద్రంలో, రాష్ట్రంలో పాలకులు ఎవరైనా విద్యా వ్యాపారాన్ని పెంచి పోషించేవారే. ప్రపంచ బ్యాంకు ఎజెండాతో, ప్రభుత్వ విద్యా రంగాన్ని ప్రైవేటీకరణకు బలి ఇచ్చినవారే. సారా వ్యాపారులనుండి, రాజకీయ వ్యాపారుల వరకు పెట్టుబడులు పెట్టి, లాభాలు గుంజే రంగంగా విద్యా రంగాన్ని దిగజార్చారు. 25 ఏండ్ల క్రితం ట్యూషన్ ఫీజులతో మొదలై, రెసిడెన్షియల్ కాలేజీలై, చివరకు ఎంసెట్ ర్యాంకుల ఫ్యాక్టరీలైనాయి. ర్యాంకుల హింసను భరించలేక, విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే, విద్యా వ్యాపారులు మాత్రం విద్యా మార్కెట్‌ను రాష్ట్రంలోనేగాక, దేశం నలుమూలలకు విస్తరింప చేసుకున్నారు. ఇంటర్‌బోర్డునూ, విద్యాశాఖనూ, మంత్రి పదవుల్నీ, ఎమ్మెల్యే సీట్లనూ శాసించే స్థాయికి విద్యా వ్యాపారులు ఎదిగారు. ఈ-టెక్నో, హైటెక్నో స్కూల్స్ నుండి ఇంజనీరింగ్ కాలేజీల వరకూ, ఒలింపియాడ్ నుండి ఐఐటీ, ఐఏఎస్ ర్యాంకుల ఫ్యాక్టరీల వరకు, రాష్ట్రంలో మొత్తం విద్యారంగాన్ని రెండు, మూడు కార్పొరేట్ సంస్థలే అనకొండలా మింగేశాయి. శాసిస్తున్నాయి. వీరిప్పుడు గుత్త విద్యా కంపెనీల అవతారమెత్తారు. ఫలితంగా ఒక్కో బ్రాండెడ్ విద్యా వ్యాపార సంస్థల్లోనే లక్షలాది మంది విద్యార్థులు చేరిపోతున్నారు. ఎల్.కె.జి. చదువుకైనా. యు.పి.జి. చదువుకైనా. పిల్లలు పుస్తకాల మూటలు మోస్తుంటే. తల్లిదండ్రులు కేజీల లెక్కన డబ్బు మూటలు మోస్తున్న ప్రైవేటీకరణ రోజులివి. ఫలితంగా గుత్త వ్యాపార విద్యా సంస్థల వార్షిక వ్యాపారం కోట్లకు చేరుతున్నది. ఎక్కడికీ ఈ విద్యావ్యాపారం ప్రస్థానం?

సమాచార, సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందడంతో భారతీయ విద్య నేడు ప్రపంచ విద్యామార్కెట్‌కు, ఇంటర్‌నెట్‌కూ సరుకయ్యింది. స్వదేశీ, విదేశీ విద్యా వ్యాపార రాబందులు వాలిన బడులు మనవి, విశ్వ విద్యాలయాలు మనవి. రోజురోజుకు దేశీయ విద్యామార్కెట్ విస్తరిస్తున్నది. దీనిని దేశీయ విద్యా వ్యాపారుల అండతో అంతర్జాతీయ గుత్త వ్యాపారులు సొంతం చేసుకునే ప్రణాళికలను తీవ్రం చేస్తున్నారు. పారిశ్రామిక సంస్థల్లో జాయింట్ కంపెనీలు ఏర్పడినట్లు, విద్యా వ్యాపారంలోనూ స్వదేశీ, విదేశీ కంపెనీల మిలాఖత్‌లు ముందుకొస్తున్నాయి. నారాయణ, చైతన్య లాంటి గుత్త విద్యావ్యాపార సంస్థలతో భాగస్వామ్యం కోసం రిలయన్స్ (అంబానీ) ప్రయత్నిస్తున్నది. రిలయన్స్‌తో భాగస్వామ్యం కొరకు అమెరికాకు చెందిన బహుళజాతి విద్యా వ్యాపార సంస్థలు ప్రయత్నిస్తున్నాయి. ప్రపంచ స్థాయి టెక్నికల్, మేనేజ్‌మెంట్, యూనివర్శిటీలను అభివృద్ధి చేసే పేరుతో టాటా, బిర్లాలే కాకుండా, నేడు జిందాల్‌లు, మిట్టల్‌లు, విప్రోలు, ఇన్ఫోసిస్‌లు విద్యా మార్కెట్‌ను సొంతం చేసుకునేందుకు పరుగులు పెడుతున్నారు. దీనిలో భాగమే నారాయణమూర్తి కన్వీనర్‌గా కేంద్ర ప్రభుత్వం కమిషన్ ఏర్పాటు చేయడం. జిందాల్ వంటి కంపెనీలు స్పెషల్ ఎడ్యుకేషన్ జోన్ (ఎస్ఇజెడ్)లను ఏర్పాటు చేసుకునే అవకాశాల్ని కల్పించాలని ఈ కమిషన్ సిఫార్సు చేయడం. దేశీయ విద్యారంగాన్ని వేగంగా అంతర్జాతీయ వ్యాపారంలో విలీనం చేస్తూ, అందరికి విద్యనూ, ఉపాధినీ కోరుకునే శక్తులకు పాలకులు సవాళ్లు విసురుతున్నారు.

గత దశాబ్ద కాలంగా ఉన్నత విద్యా రంగం అన్నా, ఉద్యోగం అన్నా సాఫ్ట్‌వేర్ రంగమే దిక్కన్నట్లుగా పరిస్థితుల్ని దిగజార్చారు. అమెరికా లాంటి అభివృద్ధి చెందిన (సామ్రాజ్యవాద) దేశాలు ఇంటర్నెట్ ద్వారా బెంగుళూరు, హైదరాబాద్ నగరాల నుండే సాఫ్ట్‌వేర్ నిపుణుల మేథోశ్రమను కొల్లగొడుతున్నాయి. వీరిని తమ దేశాలకూ తరలించుకున్నారు. ఈ పరిణామంతో మన రాష్ట్రంలోనే 700లకు పైన ఇంజనీరింగ్ కాలేజీలు ప్రైవేట్ రంగంలో పుట్టుకొచ్చాయి. ఈ ఇంజనీరింగ్ విద్యా అభివృద్ధి అంతా విదేశీ మార్కెట్‌పై ఆధారపడిందే. అమెరికా ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోయింది. దీనివలన డిమాండ్ లేక, దేశీయ సాఫ్ట్‌వేర్ కంపెనీలు రిక్రూట్‌మెంట్‌లలో కోత విధించాయి. బెంచ్ మీదున్న, కిందున్న వారినీ తొలగించడం ప్రారంభించాయి. ఫలితం వందలాది ఇంజనీరింగ్ కాలేజీల్లో విద్యార్థులు చేరక. లాకౌట్‌ల దశకు చేరుకున్నాయి. లక్షలాది మంది ఇంజనీరింగ్ విద్యార్థులు నిరుద్యోగ సైన్యంలో చేరుతున్నారు. ప్రభుత్వరంగంలోని ఉద్యోగాల సంఖ్యను క్రమంగా తగ్గిస్తుండడం వలనా, ప్రైవేట్ రంగంలోని ఉద్యోగాలు కంపెనీల లాభాలపై, విదేశీ డిమాండుపై ఆధారపడి వుండడం వలనా నిరుద్యోగుల సంఖ్య పెరుగుపోతుంది. ఓ విద్యార్థి! ఉపాధి కల్పన లేని నేటి అభివృద్ధిలో నీ ఉనికి ఎక్కడ? నీ ఉపాధి ఎక్కడ?

ఇంటర్నెట్‌లతో విద్యార్థుల, యువకుల మేధస్సును కొల్లగొట్టే సామ్రాజ్యవాద దేశాలు, అదే ఇంటర్నెట్‌తో వారి మెదళ్లను విష సంస్కృతితో నింపేస్తున్నాయి. మొద్దుబారుస్తున్నాయి. ఫలితంగా ప్రతినిత్యం నిర్భయలాంటి విద్యార్థినులు, యువతులు, లైంగిక హింసకూ, దోపిడీకి గురవుతున్నారు. పెచ్చరిల్లుతున్న ఈ విష సంస్కృతిని చూపి, హిందూ మతోన్మాదులు కాలంచెల్లిన హిందూత్వ విలువలను ముందుకు తెస్తున్నారు. విద్యా కాషాయీకరణ నేడు మోడిత్వ రూపంలో మరింత ప్రమాదకరంగా రాబోతున్నది. ఉపగ్రహ నమూనాకు తిరుపతి గుడిలో పూజలూ, ఒక సన్యాసి చెప్పడంతో బంగారు నిధుల కోసం పురావస్తు శాఖ తవ్వకాలు జరపడం ... లాంటి చర్యలు శాస్త్ర, సాంకేతిక రంగాల అభివృద్ధిలో మూఢ విశ్వాసాలకూ పాత్ర ఉందని చెప్పడమే. ఈ సనాతన హిందూత్వ మూఢ విశ్వాసాల పరిరక్షణతోనే అమానుష కుల సంబంధాలపట్ల. వివక్షపట్ల విద్యార్థులలో శాస్త్రీయ, సమానత్వ భావాలు పెరగకుండా చూస్తున్నారు. ఓ విద్యార్థి మానవ విలువల్ని దిగజార్చుతున్న సామ్రాజ్యవాద విషసంస్కృతిపై, విద్యా కాషాయీకరణపై యుద్ధం ప్రకటించాల్సిన అవసరం లేదా? ఆలోచించు.

మన దళారీ పాలకులు విద్యా హక్కు చట్టం ఆమోదించగలరు. బడ్జెట్‌లో విద్యకు నిధుల్ని కుదించగలరు. ఎ.సి. గదులున్న స్కూల్స్‌ను ఎత్తిపట్టగలరు. ఎండకూ, వానకూ తడిసే బడుల్ని చూస్తూ వుండగలరు. ప్రభుత్వ ఆస్తుల్ని, నిధుల్ని కుంభకోణాలతో మింగేయగలరు. బడుగు బలహీన వర్గాల విద్యార్థుల సంక్షేమానికీ, స్కాలర్‌షిప్‌లకూ నిధుల లేమి అని సిగ్గు లేకుండా ప్రచారం చేసుకోగలరు. సామాజిక, విద్యా రంగంలోని అంతరాల్ని కాపాడే, సంరక్షించే సామ్రాజ్యవాద, దళారి పెట్టుబడిదారీ మీడియా కుట్రల్నీ, కుతంత్రాల్నీ ఛేదించాలి. దేశం కోసం విద్యకై, ఉపాధికై జరిగే ఉద్యమంలో భాగస్వాములు కావాలని PDSU పిలుపునిస్తున్నది.

విద్యార్థుల హక్కుల కోసం, సంక్షేమం కోసం, శాస్త్రీయ విద్యా సాధన కోసం, సమసమాజ విలువల పెంపుదల కోసం, ఆందోళనే ఊపిరిగా నాలుగు దశాబ్దాలుగా PDSU పోరాడుతున్నది. దేశ విద్యా రంగాన్ని స్వదేశీ, విదేశీ విద్యా వ్యాపారులు కొల్లగొట్టడం వేగమందుకున్నవేళ, విద్యా కాషాయీకరణ మోడీత్వ రూపంలో ముందుకొస్తున్నవేళ, విద్యార్థుల సంక్షేమం, ఉపాధి మార్కెట్ శక్తులపరం అవుతున్న వేళ, సామ్రాజ్యవాద విష సంస్కృతి విద్యార్థి, యువతను కబలిస్తున్నవేళ కొత్తగా ఏర్పడబోయే రెండు రాష్ట్రాలలో విద్యార్థి ఉద్యమ కర్త వ్యాలను రూపొందించుకోవాల్సిన వేళ PDSU 19వ రాష్ట్ర మహాసభ జరుగుతున్నది. విప్లవ విద్యార్థి ఉద్యమ ప్రస్తానంలో ఒక చారిత్రక మైలురాయిగా మిగిలే, ఈ మహా సభలలో వేలాదిగా విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని విద్యార్థి లోకానికి PDSU రాష్ట్ర కార్యవర్గం పిలుపునిస్తున్నది.

- **శాస్త్రీయ విద్యకై పోరాడుదాం!**
- **సామ్రాజ్యవాద విద్యనూ, విద్యావ్యాపారాన్ని ప్రతిఘటిద్దాం!**
- **అమరులు జార్జిరెడ్డి, జంపాల, శ్రీపాద శ్రీహరి, చేరాలు, కోలాశంకర్‌ల ఆశయాలను సాధిద్దాం!**

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం
(PDSU)
రాష్ట్ర కార్యవర్గం



కామ్రేడ్స్ చాంద్‌పాషా ప్రభాకర్‌ల మోటార్ సైకిళ్లను లాక్కోవటాన్ని ఖండించండి!

వేములపల్లి వెంకట్రామయ్య, టి. శ్రీనివాస్ రావు తదితరుల గూండా చర్యలను వ్యతిరేకించండి

బొగ్గుగని కార్మికనేత, సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ నాయకుడైన, కా॥ యం.డి. చాంద్‌పాషా, ప్రభాకర్‌ల మోటార్ సైకిళ్ళను తేది 01-11-2013న రాత్రి వేములపల్లి వెంకట్రామయ్య, టి. శ్రీనివాస్‌రావుల అనుచరులు లాక్కొన్నారు. గోదావరిఖనిలో GLBKS ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని తిరిగి బెల్లంపల్లి వెల్తుండగా మంచిర్యాల ప్లై ఓవర్ బ్రిడ్జి సమీప చౌరస్తావద్ద జీపుతో అడ్డగించి సినిమాల్లోని గూండాల్లా వ్యవహరిస్తూ దౌర్జన్యంగా బండి లాక్కొన్నారు, ఈ గ్యాంగ్ లక్షెట్టిపేట ప్రాంత పార్టీ సబ్ డివిజన్ నాయకుడు కా॥ దొండ ప్రభాకర్ మోటార్ సైకిల్‌ను కూడా రాత్రి 11-30 గం॥ల సమయంలో ఇంటికెళ్ళి లాక్కుపోయారు, వేములపల్లి వెంకట్రామయ్య, టి. శ్రీనివాస్‌రావులు రూపొందించిన స్క్రిప్టులో భాగంగా నంది రామయ్య, మేకల దాసు తదితరులు 8 మంది మంచిర్యాల, లక్షెట్టిపేట, గోదావరిఖనిలలో తిరుగుతూ గూండాల్లా వ్యవహరించారు. ఈ మొత్తం వ్యవహారాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము.

వేములపల్లి వెంకట్రామయ్య, టి. శ్రీనివాస్‌రావు అనుచరగణం గూండా వ్యవహారంపై పరిశీలించి మధ్యవర్తిత్వం వహించాలని, తేది 02-11-2013న ప్రజాస్వామికవాదులైన శ్రీ కర్రె లచ్చన్న (సీనియర్ న్యాయవాది, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు), గిరిజాల రవీందర్‌రావు (టి-జేఏసీ జిల్లా కన్వీనర్), బి. బాబన్న (తెలంగాణ జె.ఏ.సి. తూర్పుజిల్లా సమన్వయకర్త,) తులా మధుసూధన్ (ఓపెన్‌కాస్టు వ్యతిరేక కమిటీ నాయకులు), నైనాల గోవర్ధన్ (న్యాయవాది, జలసాధన సమితి అధ్యక్షులు), టి. సారయ్య (తెలంగాణ ప్రోగ్రెసివ్ ఫోరమ్ నాయకులు)లను మేము కోరాము. వారు బృందంగా ఏర్పడి మంచిర్యాలలోని మార్క్స్ భవన్ వెళ్ళి వేములపల్లి వెంకట్రామయ్య గారిని కలిశారు. "చాంద్‌పాషా, ప్రభాకర్ బండ్లు మీరు లాక్కొచ్చారని తెల్సిందని" విషయాన్ని ప్రస్తావించారు, "అవును తీసుకొచ్చామని" వెంకట్రామయ్య గారు అంగీకరించాడు. "నడిరోడ్డుపై అర్ధరాత్రి తీసుకురావటం ఎట్లా సమంజసమని" ఈ బృందం ప్రశ్నించింది, కేవలం బండ్లు మాత్రమే తెచ్చి ఊరుకున్నాం. వారు చేసిన ద్రోహానికి తాటతీయాల్సింది, బట్టలూడదీయాల్సింది" అన్నారు. "పాషా, ప్రభాకర్‌లు చేసింది ద్రోహం" అని, "బండ్లు, వస్తువులు తీసుకోవటం పార్టీపాలసీ" అని వెంకట్రామయ్య గారు సెలవిచ్చారు, న్యూ డెమోక్రసీ రెండువర్గాలుగా చీలింది. మేము ఒక వర్గంలో పనిచేస్తున్నాం. మా బండ్లు లాక్కోవటం ఏమిటని" వారు ప్రశ్నిస్తున్నారు అంటే "మీరంటున్నట్లు వారు చేసిన ద్రోహానికి బండ్లు లాక్కురావటం సమానమా, ద్రోహాన్ని భర్తీ చేస్తుందా" అని బృందం ప్రశ్నించింది.

"న్యూడెమోక్రసీ రెండు వర్గాలుగా చీలిపోయింది, వారు ఒకవర్గంలో పనిచేస్తున్నారు. అలా పని చేస్తున్నప్పుడు మీరు చెప్పే పాలసీ ప్రకారం మరో చీలిక పార్టీ నాయకుల వద్ద వున్న బండ్లు, వస్తువులు గుంజుకోవటం అనేది ఎలా వర్తిస్తుంది" అని బృందం ప్రశ్నించింది. "విప్లవ పార్టీలో పనిచేయకుండా, ఇంటికి వెళ్ళిపోతే మీరు చెప్పిన సూత్రం వర్తిస్తుందని" "అలా కాకుండా న్యూడెమోక్రసీ రెండుగా చీలి ఒక విప్లవ పార్టీలో వారు పనిచేస్తున్నప్పుడు మీరు చెప్పినటువంటి విధానం, పద్ధతి చాంద్‌పాషా, ప్రభాకర్‌లకు ఎలా వర్తిస్తుందని" అడిగారు.

"బండ్లు తీసుకురావటం తమరి స్థాయికి తగదని, ఇది తమరికి గౌరవ ప్రదంగా ఉండదని వారి బండ్లు, వారికిచ్చేయాలని" బృందసభ్యులంతా ఏకగ్రీవంగా వెంకట్రామయ్యగారికి సూచించగా, "ఇది మాపార్టీ నిర్ణయం, దాన్ని అమలు చేస్తామని" ఆయన అన్నారు. "విప్లవ పార్టీలు సహృద్భావ వాతావరణంలో పనిచేయాలనే ప్రజల, శ్రేయోభిలాషుల ఆకాంక్షలను పరస్పరం గౌరవించాలని" సభ్యులందరు చివరగా ఆయన్ని కోరారు. సహృద్భావ వాతావరణంలో ప్రజల, శ్రేయోభిలాషుల ఆకాంక్షల్ని విప్లవపార్టీలు గౌరవించాలనే ఆకాంక్షతో వెళ్ళిన మధ్యవర్తిత్వ ప్రజాస్వామిక వాదులతో, వెంకట్రామయ్యగారు వ్యవహరించిన విధానం తీరు ఇది.

వేములపల్లి వెంకట్రామయ్య, టి. శ్రీనివాస్‌రావుల గోబెల్స్ ప్రచారాన్ని, వారి వెంటవున్న శ్రేణులైనా నమ్ముతున్నాయా?

ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల్లో పార్టీ రాష్ట్ర మహాసభల ముందు, రాజకీయ సిద్ధాంత చర్చకోసం ఉద్దేశించి ఏర్పాటు చేసిన జనరల్ బాడీ సమావేశాల్లో, జిల్లా కమిటీ సమావేశాల్లో అనేకసార్లు వెంకట్రామయ్య గారు "ఇక మనం ఎంతమాత్రం ఈ పార్టీలో కొనసాగే పరిస్థితి లేదనీ, మనం చీలిక చివరి అంచులో ఉన్నాము, రెడ్‌ఫ్లాగ్ పార్టీ పెట్టే పనిలో ఉన్నామని" పదే పదే చెప్పినారు. న్యూడెమోక్రసీ కేంద్ర నాయకత్వాన్ని బాహాటంగా విమర్శించారు. "ఇక న్యూడెమోక్రసీలో కొనసాగడం సాధ్యం కాదని, వేరేదారి చూసుకోవాలని. దానికి సిద్ధంగావాలని" ఎన్నోసార్లు చెప్పారు. అప్పటి వరకు పార్టీ శ్రేణుల్లో వారివారి అవగాహన మేరకే జరుగుతున్న సిద్ధాంత రాజకీయ చర్చకు తెరదించుతూ 40 సం॥లకు పైగా అజ్ఞాత విప్లవజీవితంలో ఉన్న కా॥ చంద్రన్న లాంటి నాయకునిపై కుట్రతో అర్థికపరమైన ఆరోపణలకు దిగారు. తమ రివిజనిస్టు ఎత్తుగడలను అనుసరిస్తూ, గత 30 సం॥లుగా చిత్తుగా ఓడించబడుతున్న వీరి రివిజనిస్టు పంధాకనుగుణంగా, రాష్ట్ర కమిటీ నుండి మొదలుకొని క్రింది స్థాయి కమిటీల వరకు వీరి రివిజనిస్టు భావజాలం క్రింద పనిచేసేలా తప్పుడు సంస్కృతికి అలవాటు చేసి "జంబో" కమిటీలను ఏర్పరచుకొన్నారు. ఈ విధంగా 30 సం॥ల తరువాత వీరి విప్లవ ముసుగు తొలగించుకొని రివిజనిస్టు ముఖంతో పార్టీ కేడర్ ముందు నగ్నంగా నిలబడ్డారు. రివిజనిస్టు విధానాలను వ్యతిరేకించి, నిజమైన విప్లవశక్తులవైపు సమీకృతులవ్వటం ద్రోహం ఎలా అవుతుంది?

మీరూ, మీవెనుక ఉన్నవాళ్ళు సత్యహరిచ్చంద్రులా ? మీ రివిజనిస్టు రాజకీయాలను వ్యతిరేకించేవారు ద్రోహులా?

ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలో సుదీర్ఘ కాలం నుండి పార్టీపై పెత్తనం వేములపల్లి వెంకట్రామయ్య, టి. శ్రీనివాస్‌లదే. జిల్లా సెంటర్ పేరుతో వీరు ఏమైనా చేస్తారు. వీరికి అణిగి మణిగి వుంటే ఏమనరు. ప్రశ్నిస్తే, ఎదురు తిరిగితే ఇక వారి సంగతి అంతే. నాయకులు, కార్యకర్తలు ఏమైనా తప్పులు చేస్తే పార్టీ నిబంధనావళి ప్రకారం వ్యవహరించరు. ఈ రెండు జిల్లాల్లో వీరు ఏది చెబితే అదే పార్టీ నిబంధనావళి, క్రమశిక్షణ. తమను అన్ని రకాలుగా బలపరిస్తే ఎన్ని తప్పులు చేసినా పట్టించుకోరు. పైగా వారికి పార్టీలో ప్రమోషన్లు సైతం దొరుకుతాయి. వారి తప్పుల పట్టికలన్నీ వేముపల్లి వెంకట్రామయ్యగారి "ఏసి" రూములోని ఓ మూలకు విసిరి వేయబడతాయి. పార్టీ జిల్లా కమిటీ, డివిజన్ కమిటీ, సబ్ డివిజన్ కమిటీల అభిప్రాయాలను, నిర్ణయాలను ఏనాడూ వెంకట్రామయ్య, టి. శ్రీనివాస్‌లు గౌరవించ లేదు. ఇలాంటి వీరు న్యూడెమోక్రసీ మాదే అని చెప్పుకొనేకంటే "నో" డెమోక్రసీ అని చెప్పుకుంటే సరిగ్గా సరిపోతుంది.

భారత వ్యవసాయ రంగంలో పెట్టుబడిదారీ విధానం బాగా అభివృద్ధి అయినందున దేశంలో వ్యవసాయిక విప్లవం అవసరంలేదనే వాదనలు వెంకట్రామయ్యగారు ఏనాటి నుండో చేస్తూ వస్తున్నారు. ఎన్నికల్లో ఎవరితోనైనా పొత్తులు పెట్టుకోవడమే గాకుండా, కాలం కలిసొస్తే మంత్రి వర్గాల్లో సైతం చేరవచ్చనే విధంగా వీరు వాదిస్తున్న సంగతి పార్టీలోని వారికేగాకుండా విప్లవ శ్రేణులన్నిటికీ బాగా తెలుసు. అంతేకాదు, న్యూడెమోక్రసీ పార్టీనే ఎన్నికల కోసం రిజిస్ట్రేషన్ చేయాలనే వరకు వీరు దిగజారారు. మహోధృతంగా తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమం సాగుతుంటే "ఏసీ" గదులకే పరిమితమైన వెంకట్రామయ్యగారు ఇపుడేమో తెలంగాణ ఉద్యమం గురించి, ప్రతిఘటనా పోరాటం గురించి బహిరంగ సభల్లో గొంతు చించుకోవటం దెయ్యాలు వేదాలు వల్లించడంలాంటిదే!

వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి హయాంలో జరిగిన ఖానాపూర్ ఉప ఎన్నికల్లో తెలంగాణకు వెన్నుపోటు పొడిచే విధంగా కాంగ్రెస్ పార్టీతో లోపాయకారి ఒప్పందం చేసుకున్న వాస్తవాన్ని కాదంటారా వెంకట్రామయ్యగారు? కాంగ్రెస్‌కు ఓట్లేయించినపుడు పార్టీ విధానం ఏమైందో సెలవిస్తారా వెంకట్రామయ్యగారు?

లక్షలాది రూపాయలను గోల్‌మాల్ చేసే వారిని, లక్షలాది రూ॥ల పార్టీ నిధులతో భవంతులు నిర్మించుకునే వారిని, విప్లవపార్టీ, ప్రజాసంఘాల ముసుగులో భూములాక్రమించుకున్న వారిని వెంటేసుకుని, అంటకాగటం లేదా? మీ రివిజనిస్టు రాజకీయ విధానాలను వ్యతిరేకించి, విప్లవోద్యమం కోసం నిజాయితీగా నిలబడేవాళ్లను దృష్టిలో వుంచుకొని "వుండే వాళ్ళు ఉండవచ్చు, పోయేవాళ్ళు పోవచ్చు, పోయేవాళ్ళు చెబితే దండలేసి పంపిస్తాం", "పెళ్ళిరోజు- చనిపోయిన రోజు దండలేస్తారు" అన్నారు. పోయేవాళ్ళకు చనిపోయారనుకొని దండలేసి పంపిస్తామని" వ్యంగ్య వ్యాఖ్యలతో వెంటపడి వేధించడం ఏ విప్లవ సాంప్రదాయమో సెలవిస్తారా? వెళ్ళిపోయిన వాళ్ళ కుటుంబాల దగ్గరకెళ్ళి, అయితే బుజ్జగింపులు, కాకుంటే బెదిరింపులకు పాల్పడుతున్న వి. వెంకట్రామయ్య, టి. శ్రీనివాస్‌రావులకు విప్లవ ప్రత్యామ్నాయాన్నెంచుకున్న వారిని విమర్శిస్తూ, బహిష్కరించే నైతిక అర్హత లేదుగాక లేదని మేము ఈ సందర్భంగా చెప్పదలిచాం.

సి.పి.ఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ ఐ.ఎఫ్.టి.యు. తదితర ప్రజాసంఘాలన్నీ రాష్ట్రవ్యాప్తంగా రెండుగా చీలినవి. ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలో వేములపల్లి వెంకట్రామయ్య, టి. శ్రీనివాస్‌రావుల కోటకు బీటలు వారుతున్నాయి, వీరు పార్టీని, ఇప్పూను తమ జాగీరుగా భావిస్తున్నారు. వీరి రివిజనిస్టు విధానాలను ఈ జిల్లాల్లో అనేక మంది నాయకులు, కార్యకర్తలు వ్యతిరేకిస్తున్నారు. గత 3. 4 నెలలుగా నయాన, భయాన అనేక మందిని తమ గుప్పెట్లో ఉంచుకొంటూ వస్తున్నారు. అయినా ఒక్కొక్కరుగా, కరీంనగర్, రామగుండం, పెద్దపల్లి, సిరిసిల్లా, జమ్మికుంట ప్రాంతాల్లోని మెజారిటీ మావెనక సమీకృతమైంది. ఈ ఇద్దరు అగ్రనేతల కేంద్రస్థానాలైన మంచిర్యాల, శ్రీరాంపూర్‌లలో వీరివెనక ఎవరు మిగలని పరిస్థితి ఏర్పడింది. జిల్లాకేంద్రం, లక్షెట్టిపేటతో సహా అనేక ప్రాంతాల్లో నిజమైన విప్లవోద్యమ నిర్మాణం వెనుక వీరి రివిజనిస్టు విధానాలను బాహాటంగా వ్యతిరేకిస్తు సమీకృతమవుతున్నారు. అందుకే అదిరింపులు, బెదిరింపులు, గూండా చర్యలతో రెచ్చిపోతున్నారు.

ఆఫీసులు వి.వి. గారి స్వంత ఆస్తులా ? పార్టీకి, ఇఫ్టూకి చెందిన ఆఫీసులు, మోటార్‌సైకిల్లు, జీపు, ఉమ్మడి సంస్థకు చెందినవి. ఇవి పార్టీ నిధుల ద్వారా సమకూర్చబడినవి, కా॥ చాంద్‌పాషా, ప్రభాకర్‌లు వ్యక్తులుగా వెళ్ళిపోలేదు. మొత్తంగా పార్టీ రెండుగా చీలగా వీరు మా పార్టీవైపు ఉన్నారు. పనిచేస్తున్నారు. వీరిబండ్లు లాక్కోవటం, ఆఫీసులకు తాళాలు వేసుకోవటం, మావైపు వస్తున్నవారిని, వారి కుటుంబాలను ఇబ్బంది పెట్టడం అప్రజాస్వామికం. ఇది కయ్యానికి కాలుదువ్వటం తప్ప మరొకటి కాదు. బొజ్జ బిక్షమయ్య పార్టీని వదిలి వెళితే పార్టీ నిధుల ద్వారా కొన్న బండిని వీరు ఆయన ఇంటికి వెళ్ళి మరీ అప్పగించారు, నేడు పార్టీ చీలి మావైపు వచ్చిన నాయకుల బండ్లను గూండా గిరితో గుంజుకుంటున్నారు. ఇదేం నీతి?

కామ్రేడ్స్ చాంద్‌పాషా, ప్రభాకర్‌ల బండ్లను వెంటనే వెనక్కి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. వీరి గూండా చర్యలను ఖండించాలని, తప్పుడు ప్రచారాలను వ్యతిరేకించాలని ప్రజలను, ప్రజాస్వామికవాదులను, ప్రజా సంఘాలను కోరుతున్నాము. ఇలాంటి తప్పుడు, గుండా పద్ధతుల ద్వారా విప్లవ రాజకీయాలను కట్టడి చేయగలమని కలలు కనవద్దని స్పష్టంచేస్తున్నాము.

విప్లవాభివందనాలతో....

సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ

కరీంనగర్ - ఆదిలాబాద్ జిల్లా కమిటీ

జడలు వేసుకొనే మట్టి మనుషుల వీరోచిత విప్లవగాథ = చైనా విప్లవ పోరాట సాంప్రదాయాలు

చరిత్ర అధ్యయనం ఎప్పుడూ ఆసక్తికరంగానే ఉంటుంది. ఆ చరిత్ర ఒక విప్లవోద్యమ చరిత్ర అయితే ఇంక పుస్తకం పూర్తి అయ్యేనాటికి రక్తంలో ఆమ్లజని శాతం పెరుగుతుంది. శరీరంలో పాజిటివ్ హార్మోన్లు ఉత్పత్తి అవుతాయి. చేతులు చాచి మైదానాల్లో పరిగెత్తాలనిపిస్తుంది. గొంతెత్తి ఉత్తేజగీతాలు ఆలపించాలని పిస్తుంది. నడుం బిగించి కార్యరంగంలో దూకాలనిపిస్తుంది. పై చేష్టలన్నింటినీ ప్రేరేపించే గుణగణాలున్న పుస్తకం "చైనా విప్లవ పోరాట సాంప్రదాయాలు."

వామపక్ష సాహిత్యానికి 'చదివించలేని' తత్వం ఉంటుందనే విమర్శ పూర్తిగా కొట్టి వేయాల్సింది కాదు. కఠినమైన, అర్థం కాని (అనువాదాల నుండి దిగుమతి చేసుకొన్న) పిడి పదాలు... క్లిష్టమైన వాక్యాలు... వెరసి ఆ సాహిత్యం పట్ల అంతులేని అనురాగం ఉంటే తప్ప చదవలేని పరిస్థితి చాలా పుస్తకాలు కల్పిస్తాయి. కానీ ఈ పుస్తకం అందుకు భిన్నంగా చదువరి పుస్తకాన్ని ప్రేమిస్తూ ముందుకు జరిగేటట్లు చేస్తుంది. ఇందులోని వస్తువే కాదు... శైలి. పదాల ఎన్నికలోని సరళత. సహజత. పూర్తిగా చదివిందాకా వదల బుద్ధి కాని పరిస్థితిని కల్పిస్తుంది

చైనాకు, భారత దేశానికి ఉన్న పోలిక. సైద్ధాంతిక దృక్పథం ఉంది. రెండూ వ్యవసాయ ఆధారిత దేశాలే. భారతదేశంలో విప్లవం రావాలని కోరుకొనే వాళ్ళు, ఆ కృషిలో పాలు పంచుకోవాలనుకొనే వాళ్ళు మనకంటే ముందు ఆ లక్ష్యాన్నిచేరుకొన్న చరిత్ర తప్పక చదవాలి. ఆ విజయం వెనుక ఒడ్డిన ప్రాణాలను లెక్క పెట్టుకోవాలి. చేసిన త్యాగాలను కళ్లకద్దుకోవాలి. దానికై పన్నిన వ్యూహాలను గుర్తెరగాలి. పునాదిగా వేసిన సిద్ధాంత పటుత్వాన్ని తట్టి చూడాలి.ఆ పునాదిపై నిర్మాణానికి చేసిన కఠోరమైన పరిశ్రమను పరికించాలి. చివరిగా ఈ సాంప్రదాయాలు మన దేశ పరిస్థితులకు ఎలా అన్వయించాలో అధ్యయనం చేయాలి. కామ్రేడ్ చంద్రంగారు ఈ పుస్తకం రాసి విప్లవ కార్యశీలురకు, విప్లవ స్వాప్నికులకు పని సులువు చేశారు.

కొన్ని పుస్తకాలు అధ్యయనానికి దారులు వేస్తాయి. ఆయా పుస్తకాలలో ప్రస్తావించిన అనేక అంశాలపై ఆపేక్ష పెరిగి లోతులకు వెళ్ళి చదవాలనే కోరిక పెరుగుతుంది. పాఠకుని జ్ఞానతృష్ణను పెంచి... అతడు లేక ఆమె ప్రాపంచిక దృక్పధాన్ని ప్రభావితం చేసే సత్తా కలిగి ఉంటాయి అవి. వారు నడిచేటప్పుడు దారి దీపాలవుతాయి. "చైనా విప్లవ సాంప్రదాయాలు" పుస్తకం ఆ విధంగా చదువరులకు ఉద్దీపనము, ఉత్తేజము అవుతుంది. 1989లో ఈ పుస్తకం "ప్రజాపంథా ప్రచురణలు"గా మొదట ప్రచురితం అయినప్పుడు చదివాను. విప్లవ రాజకీయ నవలలు కొత్తగా ఆ బాటలో వచ్చి వారికి ఉత్సాహాన్నిస్తాయి. తరువాత సిద్ధాంతం ప్రాతిపాదికగా ఉన్న ఇలాంటి విప్లవ చరిత్రలు అత్యంత ఉపయోగకరంగా ఉంటాయి. ఈ పుస్తకం 2010 దాకా మళ్ళీప్రచురణకు నోచుకోక పోవటం శోచనీయం. విప్లవ శ్రేణుల రాజకీయ ఎదుగుదల అవసరరీత్యా చూస్తే బాధ్యతారాహిత్యం కూడా.

భారతదేశ విప్లవానికి వ్యవసాయ విప్లవం ఇరుసు. ఈ దశలో గ్రామాల్లో భూస్వాములకు, వాళ్ళ గూండాలకు వ్యతిరేకంగా చిన్నకారు, మధ్య తరగతి రైతులు, రైతుకూలీలు చేసే కొన్ని చట్టబద్ధ, చట్టవ్యతిరేక పోరాటాలు అంతిమంగా వాళ్ల భూముల స్వాధీన దశకు చేరుకొంటాయి. ఈ క్రమంలో ఏర్పడే ఘరణలను ఎదుర్కోవటానికి అవసరం అయ్యే ఆయుధాలు... ప్రజలు, వారికి దన్నుగా నిలబడ్డ విప్లవ కార్యకర్తలు చేపట్టాల్సి ఉంటుంది.ఇది ప్రతిఘటన స్థాయిలోనే ఉంటుంది. సాయుధ విప్లవానికి సన్నాహక దశ అయినా ఈ ప్రతిఘటనోద్యమం యొక్క విశిష్ట ఆవశ్యకత గురించి చర్చనీయం అయిన ఈ సందర్భంలో ఈ పుస్తకం మరొకసారి అందరూ చదవాల్సిన అవసరం ఉంది. చైనా విప్లవ ప్రారంభం నుండి మావోనాయకత్వంలో వారు ఆయా పరిస్థితులకు అనుగుణంగా తీసుకొన్న పోరాట రూపాలను ఇప్పుడు మననం చేసుకోవటం సందర్భోచితం అవుతుంది. అలాగే విముక్తి కోసం చైనా కమ్యూనిస్టు పార్టీ కేడరు, ప్రజలు చేసిన త్యాగాలు మోయటం ఈ నాటి విప్లవ సంస్థలకు ఆవశ్యకమే కాదు అనివార్యం కూడా.

ఈ పుస్తకంలో చైనా విప్లవ గతి ఎలా సాగిందో కళ్ళకుకట్టినట్లు వర్ణనతో బాటు కొన్ని ముఖ్యమైన సంగతులు కా॥ చంద్రంగారు వక్కాణించి చెప్పారు. చైనా కమ్యూనిష్టు పార్టీలో తలెత్తిన అతివాద,

పుస్తకం పేరు
చైనా విప్లవ పోరాట సాంప్రదాయాలు
రచయిత : కామ్రేడ్ చంద్రం
ప్రచురణ : ప్రజాపంథా ప్రచురణలు
ముద్రణ : 1989

మితవాద పోకడలు విప్లవ గమనానికి చేసిన నష్టాలు... మావో వాటిని ఓడిగా సరిచేసిన వైనం బాగా వివరించారు. చైనా కమ్యూనిస్టు పార్టీ బాల్యావస్థ నుండి తన కనుమరుగు వరకు సిద్ధాంత సమతుల్యానికి ఆయన అలుపెరుగని పోరాటం చేసారు. పార్టీ ప్రాధమిక దశలో, పోరాటాలను చట్టబద్ధం చేసి సిద్ధాంతాన్ని మేధావి వర్గానికే పరిమితం చేయాలనే మితవాద ధోరణి నుండి చైనాలో బూర్జువా ప్రజాస్వామిక విప్లవ కర్తవ్యాలను నిర్వహించ నవసరం లేదనే అతివాద ధోరణి వరకు తిరస్కరించగలిగారు.

బూర్జువా ప్రజా స్వామిక విప్లవం విజయవంతం అయ్యి, పెట్టుబడీ దారి విధానం అభివృద్ధి చెందేదాక కార్మిక వర్గం వేచి ఉండాలనే చెంటూషి వాదనను కూడా పార్టీ మూడవ జాతీయ మహాసభలో తిప్పిగొట్టారు. అతివాద పంథా వలన ప్రజాస్వామిక ప్రభుత్వానికి, సోషలిష్టు ప్రభుత్వానికి గల వ్యత్యాసం గందరగోళం అయ్యింది. చైనాలో తిరుగుబాట్లు విఫలం అవటానికి కారణాలు ప్రజల సంసిద్ధత లేక పోవటం కాదు, నాయకులు అనుసరించిన తప్పుడు ధోరణులే. ఈ తప్పుడు ధోరణుల మూల్యం ఒక్కోసారి వేల ప్రాణాలతో చెల్లించాల్సి వచ్చింది. కానీ మావో ప్రతి మూల మలుపులో చైనా పరిస్థితులను ఎప్పటి కప్పుడు అంచనా వేస్తూ సరైన ఉద్యమ పంథాను నిర్వచిస్తూ, చిన్న నిప్పురవ్వని దావానలంగా మార్చ గలిగాడు.

వైరుధ్యాలను అర్థం చేసుకోవటంలో మావో నిష్ణాతుడు. సామ్రాజ్యవాదల మధ్య వైరుధ్యాలని అర్థం చేసుకొని, జాతీయ బూర్జువాలతో కలిసి విశాల ఐక్య సంఘటన అవసరాన్ని ఆయన పదే పదేనొక్కి చెప్పాడు. ఆ దిశగా అంతర్గతంగా పార్టీనీ, బయట చాంకై షేక్ ప్రభుత్వాన్ని ఒప్పించే ప్రయత్నం చేశాడు. చాంకై షేక్ బ్రిటన్, ఫ్రాన్స్ అనుకూల నైజాన్ని జపాన్ సామ్రాజ్యవాదాన్ని జయించటానికి సోపానంగా మార్చుకోవటానికి ఆయన చేసిన ప్రయత్నం ఈ పుస్తకంలో విస్తృతంగా చాలా చోట్ల చర్చించబడింది. ఒకానొక కీలక సమయంలో భూస్వాముల స్వాధీనం కూడా వాయిదా వేయటానికి సిద్ధపడింది చైనా కమ్యూనిష్టు పార్టీ.మావో యుద్ధ వ్యూహాలు, ఎత్తులకు పై ఎత్తులు చైనా విప్లవం సఫలీకృతం కావటానికి కీలకమైనవి. గెరిల్లాలు, రెడ్ గార్డ్స్ వలంటీరు దళాలు... అవసరాన్ని బట్టి వారు సాగించిన మొబైల్ యుద్ధాలు, శత్రువుని చికాకు పెట్టే గెరిల్లా యుద్ధాలు, అంతిమంగా సాయుధ దళాల విముక్తి పోరాటాల వర్ణన వళ్ళు గగుర్పొడిచేటట్లు వర్ణించారు. లాంగ్ మార్చ్ ప్రారంభం కావటానికి దోహదం చేసిన పరిస్థితులు ఇందులో మనకు బాగా అర్థం అవుతాయి. లెక్క లేనన్ని ఆర్థిక, రాజకీయ, ప్రాకృతిక, మానసిక కష్టాలను సహించి షెన్సీలోని విముక్త ప్రాంతానికి చేరిన తీరు మరికొంత విపులీకరిస్తే బాగుండేదనిపించింది.

తెలంగాణ ప్రజాఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ ఆకుల భూమయ్యకు విప్లవ జోహార్లు!



తెలంగాణ ప్రజాఫ్రంట్ అధ్యక్షులు కామ్రేడ్ ఆకుల భూమయ్య డిసెంబర్ 24న హైదరాబాద్‌లోని విద్యానగర్‌లో రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. కామ్రేడ్ భూమయ్య మరణం పీడిత ప్రజా ఉద్యమానికి ప్రత్యేకించి తెలంగాణ ప్రాంతానికి తీరని లోటు. కామ్రేడ్ భూమయ్య అకాల మరణానికి సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ తన తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నది. ఆ కామ్రేడ్ కుటుంబ సభ్యులకు, టి.పి.ఎఫ్ శ్రేణులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నది.

కామ్రేడ్ ఆకుల భూమయ్య విద్యార్థి దశనుండే విప్లవ విద్యార్థి ఉద్యమ నాయకుడిగా తన కృషిని ప్రారంభించారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉండగా ఉపాధ్యాయ ఉద్యమానికి నాయకుడిగా ఉంటూనే అనేక ప్రజా ఉద్యమాల్లో క్రియాశీల పాత్రను పోషించారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం గత 20 సంవత్సరాలుగా కృషి సాగిస్తూ వస్తున్నారు. తెలంగాణ జనసభ మొదలు నేటి టి.పి.ఎఫ్ వరకు అనేక సంస్థల్ని స్థాపించడంలో కీలక పాత్ర పోషించడమే గాకుండా వాటికి నాయకత్వం వహిస్తూ వచ్చారు. ఈ క్రమంలోనే రాజ్యం భూమయ్యపై కత్తిగట్టింది. అదిరింపులను, బెదిరింపులను, పోలీస్ కేసులను అదేపనిగా సాగించింది. వీటన్నింటిని సైతం కా॥ భూమయ్య ఎందుర్కొంటూ ముందుకే సాగారు.

ఈ నేపథ్యంలో జరిగిన రోడ్డు ప్రమాదం, దాన్లో కా॥ భూమయ్య మరణంపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. భూమయ్య మరణంపై వ్యక్తమవుతున్న ఈ అనుమానాల్ని నివృత్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిట్టింగ్ న్యాయమూర్తి చేత విచారణ జరిపించాలని మా పార్టీ డిమాండ్ చేస్తున్నది. అనేక అనుమానా లున్న దృష్ట్యా దీనిని నివృత్తి చేయాల్సిన బాధ్యత కూడా రాష్ట్ర ప్రభుత్వానిదేనని మా పార్టీ గట్టిగా అభిప్రాయపడుతున్నది.

కామ్రేడ్ ఆకుల భూమయ్య మరణం పట్ల మరోసారి మా పార్టీ తన తీవ్ర విచారాన్ని, సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నది. ఈ సందర్భంగా ఆయనకు వినమ్రంగా విప్లవ జోహార్లు అర్పిస్తోంది. వారి కుటుంబ సభ్యులకు, ఉద్యమ శ్రేణులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నది. కామ్రేడ్ భూమయ్య ఆశయమైన నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం జరిగే కృషిని మరింత వేగవంతం చేయాలని ఉద్యమ శ్రేణులకు విజ్ఞప్తి చేస్తున్నది.

24.12.2013

చంద్రన్న

రాష్ట్ర కార్యదర్శి

సి.పి.ఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ

చైనా విప్లవోద్యమంలో సాహితీ రంగంలో కళాకారుల, రచయితల పాత్ర ఎన్నదగినది. కొమిటాంగ్ ప్రభుత్వం వారిపై మోపిన ఉక్కుపాదానికి మూడు లక్షలమంది హత్యగావింప బడ్డారు. లూసన్ మహాయోధుడిగా నిలబడి విప్లవ సంస్కృతిని భుజాన మోసి కాపాడాడు. అలాగే చైనా కమ్యూనిష్టు పార్టీ ఆధ్వర్యాన పెకింగ్‌లో ఏర్పడిన విద్యార్థి సంఘ కార్యాకలాపాలు, వారు చేసిన త్యాగాల గురించి ఈ పుస్తకం దృష్టి పెట్టి వివరించింది. చైనా విముక్తి సాధించిన తరువాత కూడా సాంస్కృతిక విప్లవంలో వారి పాత్ర అనన్యమైనది. చైనా ప్రజల వీరోచిత ప్రతిఘటనకు దోహద పడిన అంతర్జాతీయ పరిస్థితుల గురించి కూడా రాసారీ పుస్తకంలో. జపాన్ సామ్రాజ్యవాద యుద్ధంలో మానవ జాతి చరిత్రలో మాయని మచ్చగా మిగిలి పోయిన మారణకాండ కళ్ళకు కట్టినట్టు వర్ణించబడింది.

మహత్తర సాయుధ పోరాటం చేసి సాధించుకొన్న విప్లవ ఫలాలని పూర్తిగా అనుభవించకుండానే రివిజనిజం జడలు విప్పి మింగేసింది. చైనా ప్రజల అసమాన త్యాగాల మీద నిర్మించుకొన్న చైనా నవ నిర్మాణం అవకాశవాదుల కబంధ హస్తాల బలిమికి కూలిపోతుంది. మావో అనంతర చరిత్ర చదువుతుంటే ఇవే భావాలు కలుగుతాయి. అయినా, నాగరికత అని చెప్పబడ్డ ప్రపంచానికి దూరంగా బ్రతికిన చైనా మూలవాసులూ, జడలు వేసుకొనే మట్టి మనుషులూ సామ్రాజ్యవాద రాక్షసిని ఎదురొడ్డిన సాహసం నభూతో న భవిష్యత్తు. పీడిత ప్రజల విముక్తి యుద్ధాలకు కావలసిన ముడి సరుకులు తెగువ, త్యాగం అనీ... సిద్ధాంతం, నాయకత్వం వాటిని ముందుకు నడిపించే కరదీపికలు అని **"చైనా విప్లవ పోరాట సాంప్రదాయాలు"** పూర్తిగా చదివాక నిర్ధారణకు వచ్చి పుస్తకం మూస్తాము. అక్షర దోషాలను సరి చేసి, నూతన పరిణామాల్ని జోడించి మళ్ళీ మళ్ళీ ముద్రణ పొందాల్సిన పుస్తకం ఇది.

నూతన ప్రజాతంత్ర విప్లవ లక్ష్య సాధనలో

విప్లవ పార్టీ ప్రాధాన్యత

1995లో "ప్రజాపంథా" 10 సం॥రాల ప్రత్యేక సంచిక వెలువడింది. ఈ పత్రికలో విప్లవ పార్టీ ప్రాధాన్యత గురించి కామ్రేడ్ ఎం.ఎన్.ఎస్‌గారు వ్యాసం రాశారు. ఈ వ్యాసాన్ని విప్లవ శ్రేణుల, పాఠకుల అవగాహన కోసం వారి రచయిత మృతి చెందిన సందర్భంగా పునర్ ముద్రిస్తున్నాం.

\- సహ సంపాదకులు

మన దేశ ప్రస్తుత సామాజిక వ్యవస్థ 1949కి ముందు గల చైనాను పోలివుంది. మన దేశానికి కొన్ని ప్రత్యేకతలు ఉన్నా మన విప్లవ పంథా మౌలికంగా చైనా విప్లవ పంథాను పోలి ఉంటుందని నిర్ధారించాము. అందుకనుగుణంగానే మన విప్లవ పంథాను రూపొందించుకున్నాము. చైనా విప్లవ విజయ సాధనలో "మూడు మంత్ర దండాలను" పేర్కొన్నారు. అవి (1) మార్క్సిస్టు-లెనినిస్టు సిద్ధాంత దర్శకత్వంలో ప్రజలతో మమేకమైన చైనా కమ్యూనిష్టు పార్టీ (2) అట్టి పార్టీ నాయకత్వంలో విప్లవ వర్గాలతో కూడిన ఐక్య సంఘటన (3) పార్టీ నాయకత్వాన నడిచే ప్రజాసైన్యం. భారత విప్లవకారులు ప్రారంభం నుండి ఈ మూడు మంత్ర దండాలను సంపాదించడంలోనూ. వాటిమధ్యగల సంబంధాలను అర్థం చేసుకొనడంలోనూ ఘోరంగా విఫలమయ్యారు. ముఖ్యంగా ఈ మూడింటిలో కీలకమైన విప్లవ పార్టీ నిర్మాణ ఆవశ్యకతను పూర్తిగా విస్మరించారు. నిర్లక్ష్యం చేశారు. ఈ మూడు మంత్ర దండాలను, వాటిలో విప్లవ పార్టీ నిర్మాణ ప్రాముఖ్యతను మన పార్టీ నాయకత్వం ప్రారంభం నుండీ గుర్తిస్తూ వచ్చినా. సాపేక్షికంగా సరైన అవగాహన కలిగిఉన్నా, ఆచరణలో అమలు చేయడంలో విఫలమయ్యింది. ఆచరణ క్రమంలోనే తప్పులనుండి, విఫలతలనుండి గుణ పాఠాలు తీసుకొని విప్లవ పార్టీ నిర్మాణానికి పూనుకుంటున్నాం. పటిష్ట పరచడానికి కృషి సాగిస్తున్నాం. విప్లవ పార్టీ నిర్మాణంలో మహోపాధ్యాయుల బోధనలను గుర్తుచేస్తూ మన నిర్మాణ కృషిని పరిశీలిద్దాం.

రష్యన్ విప్లవంలో లెనిన్ నాయకత్వాన గల బోల్షివిక్ పార్టీ విజయ పతాకాన్ని ఎగురవేసింది. మితవాద, అతివాద ధోరణులను ఎదిరించి పటిష్టమైన విప్లవపార్టీని నిర్మించారు. అతి క్రూరమైన, నిరంకుశమైన జారు చక్రవర్తిని. వారి తొత్తులను ఓడించి ప్రపంచంలో ప్రథమ కార్మికవర్గ రాజ్యాన్ని స్థాపించారు.

బోల్షివిక్ పార్టీ చరిత్ర గురించి కామ్రేడ్ స్టాలిన్ ఈ విధంగా చెప్పారు ...

"శాంతియుత పరిస్థితుల్లో పెరిగి, అవకాశవాదుల తోక పట్టుకొని ప్రయాణిస్తూ "సమాజ సంస్కరణలను" గురించి కలలుగంటూ సామాజిక విప్లవమంటే భయపడుతూ ఉండే పశ్చిమ యూరోపియన్ సోషల్ డెమోక్రటిక్ పార్టీలాంటి మామూలు రకం పార్టీలు విప్లవ పార్టీలు కాజాలవు".

"ఒక కొత్తరకంపార్టీ మార్క్సిస్టు - లెనినిష్టు పార్టీ సామాజిక విప్లవ పార్టీ పెట్టబడీదారీ విధానంపై నిశ్చిత పోరాటం సాగించడానికి శ్రామికవర్గాన్ని సన్నద్ధం చేయడానికి సామర్థ్యంగల పార్టీ ఒక్కటే అలాంటి విప్లవ పార్టీ అవుతుంది."

రష్యాలో బోల్షివిక్ పార్టీ ప్రారంభంనుండి సభ్యుల ప్రామాణికత ఎలా ఉండాలి? ఏ వర్గాల ప్రయోజనాల కోసం ఉండాలి? కమిటీలు, పని పద్ధతులు తదితర విషయాలపై తీవ్రమైన అంతరంగిక పోరాటాలు లెనిన్, స్టాలిన్‌ల నాయకత్వాన సాగాయి. పార్టీలో చేర్చుకొనే సభ్యుల ప్రామాణికతను గురించి, ఏ వర్గ ప్రయోజనాల కొరకు నిలిచేది, కమిటీల, ఎన్నిక, పని పద్ధతులు కేంద్రీకృత ప్రజాస్వామిక సూత్రాల కనుగుణంగా స్పష్టమైన విధానాలను బోల్షివిక్ పార్టీ రూపొందించింది. కానీ విద్రోహి కృశ్చేవ్ అధికారానికి వచ్చాక పై సూత్రాలను త్రోసిపుచ్చి మొత్తం ప్రజలకోసం పనిచేసే "ప్రజలపార్టీ" అనే కొత్త సూత్రాలను ప్రవేశపెట్టారు. ప్రజలపార్టీ పేరుతో బూర్జువా వర్గానికి, కొద్దిమంది నిరంకుశ పెత్తందార్ల ప్రయోజనాలకు సేవచేసే పార్టీగా మార్చాడు. విప్లవపార్టీ సాంప్రదాయాలను, పని పద్ధతులను, సూత్రాలను ధ్వంసం చేసాడు. జాతీయ విముక్తి యుద్ధాలపై శాంతి, యుద్ధం సమస్యలపైననూ, శాంతియుత సహజీవనం తదితర సిద్ధాంతాలపై వక్రీకరణలు గావించి ద్రోహి కృశ్చేవ్ ప్రపంచ కమ్యూనిస్టు పార్టీలను విచ్ఛిన్నం చేసాడు. కృశ్చేవ్ రివిజనిస్టు సిద్ధాంతాలు ప్రపంచ వ్యాపితంగా ప్రతికూల ప్రభావం కలిగించాయి. భారత కమ్యూనిస్టు పార్టీపై కృశ్చేవ్ సిద్ధాంతాల ప్రభావం బలంగానే పడింది.

లెనిన్ చెప్పిన ఈ క్రింది మాటలు నిత్య సత్యాలని గుర్తుంచుకోవాలి.

"బూర్జువా రాజ్యాంగ యంత్రాన్ని బలప్రయోగం ద్వారా కూలదోయనిదే, దాని స్థానంలో మరొక కొత్త దాన్ని నిర్మించనిదే శ్రామిక విప్లవం అసాధ్యం...".

ఇదే విషయాన్ని కామ్రేడ్ స్టాలిన్ కూడా ఈ విధంగా నొక్కి చెప్పారు.

"మరొక విధంగా చెప్పాలంటే శ్రామిక విప్లవం బలప్రయోగం ద్వారానే జరగాలనే సిద్ధాంతం. అట్టి విప్లవానికి బూర్జువా రాజ్యాంగ యంత్రాన్ని నాశనం చేయాలనే ప్రాథమిక సిద్ధాంతం ప్రపంచంలోని సామ్రాజ్యవాద దేశాలన్నింటికీ వర్తిస్తుంది. ఆ దేశాల్లోని విప్లవోద్యమాలు ముమ్మాటికి ఈ సిద్ధాంతం మీద ఆధారపడవలసిందే."

కామ్రేడ్ మావో నాయకత్వంలో

మార్క్సిజం అజేయమైనది. మార్క్సిజంలోని మౌలిక సూత్రాల ఆధారంతో కామ్రేడ్ మావో నాయకత్వాన చైనా కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో కృశ్చేవ్ రివిజనిష్టు దొరలను వ్యతిరేకిస్తూ ఓడించారు. భారతదేశంలో కూడా విప్లవకారులు ఈ పోరాటంలో ముందు నిలిచారు. విప్లవపార్టీ నిర్మాణానికి కృషి సాగిస్తున్నారు.

పార్టీ నిర్మాణంపై రాజకీయ పెడ ధోరణుల ప్రభావం

సోవియట్ రివిజనిస్టు రాజకీయాలు భారత కమ్యూనిష్టు ఉద్యమంపై బాగా ప్రభావం కలిగించాయి. భారత కమ్యూనిష్టు పార్టీ నాయకత్వంలోని పెద్ద విభాగం కృశ్చేవ్ రివిజనిష్టు విధానాలను భుజాన వేసుకొంది. అంతకు ముందు నుండే వీరిలో గల వర్గ సంకర విధానాలకు మితవాద ధోరణులకు కృశ్చేవ్ రివిజనిష్టు సిద్ధాంతం మరింత బలాన్ని చేకూర్చింది. అనేక తప్పుడు పద్ధతులలో పార్టీ యంత్రాంగంపై వీరి ఆధిపత్యాన్ని స్థాపించుకొన్నారు. కార్మికవర్గ పోరాటాలకు, రైతాంగ పోరాటాలకు నాయకత్వం వహించాల్సిన పార్టీ క్రమంగా శాంతియుతంగా సోషలిజం సాధన అనే పేరుతో పార్లమెంటరీ పార్టీగా దిగజారింది. సమరశీల పోరాటాల స్థానంలో, విముక్తి పోరాటాల స్థానంలో వర్గ సామరస్య సిద్ధాంతం చోటు చేసుకొని, కమ్యూనిష్టు ఉద్యమ నిర్మాణాన్ని నీరు గార్చింది. మెట్టు మెట్టుగా ఎర్ర కోటను పట్టుకోవాలనే రివిజనిస్టు రాజకీయాలకు పదునైన, సమరశీల పార్టీ నిర్మాణం అవసరంలేదు. దాని ఫలితమే ఉభయ కమ్యూనిష్టు పార్టీల నిర్మాణం తర తమ తేడాలతో దిగజారిపోయింది. గ్రామాలలో సమరశీల పోరాటాలు చేపట్టుటకు ముందుకు రావడంలేదు. కార్మిక వర్గాన్ని సమరశీల పోరాటాలలోకి సమీకరించడానికి నిరాకరిస్తున్నారు. వర్గ సామరస్య విధానాలను అనుసరిస్తున్నారు. వారి ఎన్నికల వ్యూహానికి నష్టంరాని విధంగా రాజకీయ ప్రచారం చేస్తున్నారు. ఆ మేరకు పోరాటాలు చేపడుతున్నారు.

ఉమ్మడి కమ్యూనిష్టు ఉద్యమం నుండి బయటకు వచ్చిన విప్లవ శ్రేణులు ప్రారంభంలో దుందుడుకు రాజకీయాలకు గురైనారు. భారత కమ్యూనిష్టు పార్టీ (మార్క్సిస్టు-లెనినిస్టు) ప్రజాపంథా ఒంటెత్తు రాజకీయాలను ఎదిరించి సరైన మార్గం చేపట్టింది. చారు మంజుదారు వయస్సు ముదిరినవారు పార్టీ సభ్యులు కారాదని, రక్తంలో చేతులు తడిపిన వారే పార్టీ సభ్యత్వానికి అర్హులనే నిబంధనలు పెట్టి పార్టీ నిర్మాణాన్ని అపహాస్యం చేసారు. అంతేకాక నక్సల్బరీ పోరాట దశలో దుందుడుకు రాజకీయాలే సర్వస్వమైనాయి. నిర్మాణాన్ని గాలికి వదిలేశారు. ఈ దశలో ఎం.ఎల్. గ్రూపులలో రాజకీయ, సిద్ధాంత స్థాయిని బట్టి కేడరు ఎన్నిక జరుగలేదు. కార్యకర్తల కొరత కారణంగా దొరికిన వారిని పార్టీలోకి తీసుకున్నారు. అర్హతనుబట్టి గాక అవసరాన్ని బట్టి వెంట వెంటనే పై స్థానాలకు ప్రమోట్ చేయడమైనది. ఈ నిర్మాణ అరాచకత్వానికి మన పార్టీ పెద్దగా గురికాలేదు.

మనపార్టీ నిర్మాణ ప్రాధాన్యతను గుర్తించి పనిచేస్తున్నప్పటికి పై ధోరణుల ప్రభావంనుండి పూర్తిగా విముక్తి కాలేదు. మనం నిర్వహిస్తున్న రెగ్యులర్ రాజకీయ క్లాసులలో నిర్మాణంపై ఒక క్లాసును పెట్టుకొంటున్నాము. క్రింది కమిటీలు రెగ్యులర్‌గా పై కమిటీలకు తమ కార్యకలాపాల రిపోర్టులను పంపడం, వాటిని సమీక్షించుకోవడం రెగ్యులర్‌గా చేయడం లేదు. ఇటీవల కాలంలోనే పార్టీ నిర్మాణంపై కేంద్రీకరణ పెరిగింది. ప్రతి కార్యకర్త నుండీ, క్రిందిస్థాయి కమిటీ నుండి పై స్థాయి కమిటీల వరకు తమ కార్యకలాపాలను రెగ్యులర్‌గా సమీక్షించుకొనాలని నిర్ణయించాము. ఇలా తమ కార్యకలా పాలను రెగ్యులర్‌గా సమీక్షించుకొని లోపాలను సరిదిద్దుకొని భవిష్యత్ లక్ష్యాలను రూపొందించుకొని ఆచరిస్తేనే పనిలో యాంత్రికత తొలగి క్రియాశీలంగా, సృజనాత్మకంగా పనిచేయగలుగుతాము. ఎన్ని సంవత్స రములు గడుస్తున్నా పనిలో మెరుగుదల లేకుండా, ఉద్యమంలో అభివృద్ధి లేకుండా ఏ కార్యకర్తా, ఏ కమిటీ ముందుకు సాగలేదు. ఈ లక్ష్యంతో మన పార్టీ నిర్మాణంపై కేంద్రీకరించి పనిలో లోపాలను, ఇతర తప్పుడు ధోరణులను, ఆర్థిక అరాచకత్వాన్నీ, నైతిక విలువలు పాటించని ధోరణులను విమర్శించి సరిచేయడం సాగిస్తున్నాము. అయితే కొందరు తమ తప్పులను సరిదిద్దుకొనక మొండిగా వ్యవహరిస్తూ పార్టీలు మారే పనిచేస్తున్నారు. అంతకు ముందు వరకు ఎలాంటి రాజకీయ అభిప్రాయ భేదాలు వ్యక్తం చేయకపోయినా తమ తప్పులను కప్పిపుచ్చు కొనేందుకు రాజకీయాభిప్రాయ భేదాల వలన పార్టీ నుండి వైదొలగుతున్నట్లు ప్రకటిస్తున్నారు. మనపార్టీపై అనేకమైన, అవాస్తవికమైన ఆరోపణలు చేస్తూ బహిరంగ ప్రచారం సాగిస్తున్నారు. ఇలాంటి నిజాయితీలేని, తప్పులను సరిదిద్దుకో నిరాకరించే వారిని ఇతర సంస్థలు ఎలాంటి విచక్షణ లేకుండా, పరిశీలన లేకుండా చేర్చుకొంటున్నాయి. ఈ విధానం విప్లవోద్యమానికి, విప్లవ సంస్థల మధ్య ఐక్యతకు ఏ మాత్రం తోడ్పడకపోగా తీవ్రమైన హాని కలుగజేస్తుంది. మన పార్టీ మాత్రం ఇతర సంస్థల నుండి ఎవరైనా మన పార్టీలో చేరతామని వస్తే తొందర పడకుండా, వారి రాజకీయాభిప్రాయ భేదాలను తెలుసుకొని కొంతకాలం వారిని పరిశీలించాకే, వారితో వివరంగా చర్చించాకే పార్టీలో చేర్చుకొనడం జరుగుతోంది. రాజకీయ అభిప్రాయ భేదాలు లేకుండా కేవలం తమ బలహీనతలను కప్పిపుచ్చుకునేందుకు వచ్చేవారిని చేర్చుకోవడం లేదు. అట్టివారిని దూరంగా ఉంచుతున్నాం.

సంఖ్యకంటే గుణం ప్రధానం

మన పార్టీ సభ్యత్వం, శాఖలు, నిర్మాణం క్రమంగా పెరుగుచున్నది. అయినప్పటికీ సి.పి.ఐ. (ఎం-ఎల్) ప్రజాపంథా చిన్న పార్టీయే. మన రాష్ట్రంలో జనాభాతో పోల్చినా, మన పార్టీ నాయకత్వాన వివిధ రంగాల ప్రజలను సమీకరిస్తున్నా, సంఘటిత పరుస్తున్న పరిమాణంతో పోల్చినా మన పార్టీ తక్కువగానే ఉంది. అయినా కేవలం పార్టీ సభ్యత్వం పెరుగుదలే పార్టీ కార్యకలాపాలను పెంచదు. సభ్యత్వానికి సంఖ్యకంటే గుణం ప్రధానం కావాలి. సభ్యత్వ క్వాలిటీని, స్థాయిని ఖచ్చితంగా పాటించ గలిగితేనే విప్లవ పార్టీగా అభివృద్ధి చెందగలుగుతుంది. 1935-45 సం॥ల ప్రాంతాల్లో ఒక్కొక్క జిల్లాలో 5,6కు మించి పూర్తి టైం కార్యకర్తలు ఉండేవారుకాదు. అయినా వారు అహోరాత్రులు పనిచేసేవారు. ఆ రోజులలో వెనుకబాటు తనంవలన ప్రజలలో ఆదరణ తక్కువగా ఉండేది. ప్రభుత్వ నిర్భంధం హెచ్చుగా ఉండేది. అయినా అంత నిర్భంధం ఉన్నా కరపత్రాలు, పత్రికలు రహస్యంగా పంపడం సాగించేవారు. ప్రజలను చైతన్యపరచేవారు. ఆ రోజులలో ముఖ్యమైన జిల్లాలలో కూడా సభ్యత్వం 25, 30కి మించి లేదు. 1956-60ల మధ్యలోనే నాటి కమ్యూనిష్టు పార్టీ సభ్యత్వం విపరీతంగా పెరిగింది కానీ దాని కనుగుణంగా ప్రజా ఉద్యమాలు పెరగలేదు. సభ్యత్వ గుణం బాగా పడిపోయింది. పార్టీకి బాగా విరాళాలు ఇచ్చిన వారికి, సభలు, సమావేశాలకు హాజరయిన వారందరికీ సభ్యత్వం లభించింది. సభ్యుల రాజకీయ చైతన్యం, త్యాగం గీటురాయిగా తీసుకొనుట పోయి ఎన్నికల అవసరాలు ప్రాధాన్యత వహించాయి.

నేడు మనపార్టీ కార్యకలాపాలు పెరుగుతున్న దృష్ట్యాను మన ఉద్యమం పెరుగుతున్న దృష్ట్యాను మన నిర్మాణం పెరగాలి. మన నిర్మాణాన్ని పెంచాలనే ఆదుర్దాకొద్దీ సభ్యులస్థాయిని కుదించరాదు. లక్ష్యాన్ని సాధించాలనే పేరుతో ఎవరినో ఒకరిని చేర్చుకొని పూర్తి చేసామని సంతృప్తి పడరాదు. 1956-60 నాటి ఉమ్మడి పార్టీ ప్రతికూల గుణపారమును మనం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి. సభ్యుల రాజకీయ సిద్ధాంత స్థాయి, త్యాగం, క్రమశిక్షణ, నిజాయితీ ముఖ్యంగా గుర్తించాలి. ఈ పునాదిపై ఆధారపడే విప్లవ పార్టీని నిర్మించగలం. మన రాష్ట్రంలో ఉభయ కమ్యూనిష్టు పార్టీల నిర్మాణం, వారి ప్రజాసంఘాల బలం విస్తృతమైనవి. కానీ ఆచరణలో వారి బలానికి తగినట్లుగా వారి ఉద్యమాలు, కార్యకలాపాలు లేవు. ప్రధానంగా వారి రాజకీయ, సిద్ధాంత విధానంలోని లోపమే దీనికి కారణం రాజకీయాలనుబట్టే నిర్మాణం ఉంటుంది. మన పార్టీని నిర్మించే సందర్భంలో వీరినుండి లభిస్తున్న ప్రతికూల అనుభవాన్ని సదా గుర్తుంచుకోవాలి. విప్లవపార్టీ రాజకీయ, సిద్ధాంతరీత్యానే గాక నిర్మాణరీత్యాకూడా తన విప్లవ స్వభావమును సదా కాపాడుకోవాలి. సంఖ్య విస్తరణకు పాల్పడరాదు.

కేంద్రీకృత ప్రజాస్వామ్యం

లెనిన్ స్థాపించిన బోల్షివిక్ పార్టీకి ఇదొక ముఖ్య లక్షణం. విప్లవపార్టీ నిర్మాణంలోనే ఈ అంశం లోపిస్తే సజీవంగా ఉండజాలదు. కొద్దిమంది నాయకులుగానీ లేక పై కమిటీలుగానీ మన పార్టీ కార్యక్రమం, పంథా, రాజకీయ తీర్మానం రూపొందించరు. ఈ సమస్యలపై ముందుగా కేంద్ర కమిటీ చిత్తు తీర్మానాలను తయారుచేసి మహాసభలలో చర్చలకై పంపుతుంది. క్రింది నుండి పైదాకా జరిగే మహాసభలు ఈ చిత్తు తీర్మానాలను చర్చించి సవరిస్తాయి. అఖిల భారత మహాసభలో చర్చల అనంతరం ఈ తీర్మానాలను ఆమోదిస్తాయి. ఈ విధంగా మనపార్టీ ముఖ్యమైన డాక్యుమెంట్లు గ్రామస్థాయి నుండి అఖిల భారతస్థాయివరకు అత్యంత ప్రజాస్వామిక పద్ధతిలో చర్చించి ఆమోదించడం జరుగుతుంది. అయితే ఈ తీర్మానాలను మహాసభల్లో ఆమోదించిన అనంతరం అందరూ తప్పక అమలు పర్చాలి. ఒకవేళ ఎవరైనా మహాసభలలో భిన్నాభిప్రాయాలు కలిగిఉన్నా లేక వ్యక్తంచేసినా ఆమోదించిన అనంతరం అమలుపరచుట మన విధానం. అది విధిగా జరగాలి.

మరొక విషయమేమంటే అన్ని సందర్భాలలోనూ పై కమిటీల నిర్ణయాలను క్రింది కమిటీలు అమలు చేయాలి. పై కమిటీ నిర్ణయాలపై విభేదాలున్నప్పటికీ, వాటిని పై కమిటీకి తెలియచేస్తూనే, పై కమిటీ నిర్ణయాలను అమలు పర్చాలి. అదే విధంగా ఏ స్థాయి కమిటీలోనైనా మెజారిటీ నిర్ణయాన్ని అందరూ అమలు పర్చాలి. భిన్నాభిప్రాయాలను తమ కమిటీలోనే చెప్పాలి. కానీ బజార్లో బహిరంగ చర్చలు జరుపరాదు. ఈ విభేదాలు కూలీ రేట్లు, బంజరు, తదితర భూముల సమస్యలు, ప్రజలమధ్య తగాదాలు పరిష్కరించే తీరుపైనను రావచ్చును. రాజకీయ, సిద్ధాంత సమస్యల పైనను రావచ్చును. వ్యక్తి అభిప్రాయాలకన్నా సమిష్టి నిర్ణయాలకు ప్రాధాన్యమివ్వాలనేది ఇక్కడ ముఖ్యం. పై కమిటీలు ఎప్పటికప్పుడు క్రింది కమిటీలకు సకాలంలో సర్క్యులర్ల ద్వారా తమ సూచనలను, ఆదేశాలను, కర్తవ్యాలను పంపించాలి. క్రింది కమిటీలు ఎప్పటికప్పుడు రెగ్యులర్‌గా తమ పరిధిలోని కార్యకలాపాల రిపోర్టు, రాజకీయ, ఆర్థిక పరిస్థితి గురించి, ప్రజల పరిస్థితిని గురించిన రిపోర్టులు పైకమిటీలకు పంపించాలి. ఇలా రెగ్యులర్‌గా పైనుండి క్రిందకు, క్రిందనుండి పైకి వివిధ అంశాలపై సమాచారం పంపించుకోవాలి. అలా చేస్తేనే పార్టీ సజీవంగా, క్రియాశీలంగా, సృజనాత్మకంగా ఉండగలుగుతుంది. పార్టీలో మురికి చేరకుండా వుంటుంది. ఒకవేళ మురికి, కుళ్ళు తలెత్తినా వెంటనే గ్రహించి తొలగించుకో గలుగుతాము. ఈ విషయంలో మన పార్టీ గతానికంటే కొంత మెరుగులు సాధించినా నేటికీ సంతృప్తికరముగా లేదు. మన పనిలో పూర్తి మార్పు తీసుకొని రావాల్సి ఉంది. కేంద్రీకృతం, ప్రజాస్వామికం రెండింటి మధ్య సమన్వయం ఉండాలి. ఏ ఒక్క అంశాన్ని కొద్దిగా ఎక్కువ నొక్కినా నష్టాలకు దారితీస్తుంది. నియంతృత్వానికి దారితీయరాదు. అరాచకత్వానికి దారితీయ రాదు. ఈ సూత్రాన్ని సరిగా అమలు చేయడంలో నాయకత్వం పైననే పై కమిటీలపైననే ప్రధానంగా ఎక్కువ బాధ్యత ఉంటుంది.

విమర్శ - ఆత్మ విమర్శ

ఇది విప్లవకారులకు వజ్రాయుధం లాంటిది. మరే ఇతర బూర్జువా పార్టీలు కూడా ఈ ఆయుధాన్ని ఉపయోగించలేవు. విమర్శ - ఆత్మ విమర్శను కొంతమేరకు మన పార్టీలో అమలు పరుస్తున్నాం. దీనిలో మనం చాలా అభివృద్ధి సాధించవలసి ఉంది. ఉమ్మడి కమ్యూనిష్టు ఉద్యమం ఒక క్రమంలో దాన్ని విస్మరించింది. ఫలితంగా ఆ పార్టీలు అలా దిగజారాయి. మనం దీనినుండి ప్రతికూల పారంగా నేర్చుకొనాలి. అన్ని స్థాయి కమిటీలలో విమర్శ - ఆత్మ విమర్శను శాస్త్రీయమైన పద్ధతులలో అమలులోకి తీసుకురావాలి. దానిని సరిగా అమలు చేయకపోతే పార్టీలో అనేక రుగ్మతలు ప్రవేశిస్తాయి.

విమర్శ - ఆత్మ విమర్శ అనే విధానం ఇంటిని శుభ్రపరచుకొన్న ట్లుగానే పార్టీని పరిశుభ్రం చేస్తుంది. గ్రామీణ ప్రాంతాలలో రైతు కూలీలు చిరిగిపోయిన బట్టలతో, మురికి చేతులతో ఉన్నా వారి ఆలోచనలు పదునైనవిగా ఉంటాయని కా॥ మావో చెప్పారు. అదేవిధంగా కొందరు పైకి పరిశుభ్రంగా కనిపించినా వారి ఆలోచనా విధానం మలినంగా ఉంటుందన్నారు.

విమర్శ-ఆత్మ విమర్శను కమిటీలు ఎజెండాలో రెగ్యులర్‌గా చేర్చాలి. అయితే ఇది యాంత్రికంగా తయారు కాకుండా చూచుకోవాలి. విమర్శ విమర్శ కొరకు గాకుండా చూడాలి. పదే పదే ఒకేరకం తప్పులు చేయడం పదే పదే ఆ అంశంపై ఆత్మ విమర్శ చేసుకోవడం ఏమాత్రం సరైనది కాదు. దానివలన అట్టి కామ్రేడ్ తప్పులనుండి బయటపడకపోగా మిగతా కామ్రేడ్స్‌కు కూడా ఆ జబ్బు ప్రాకే ప్రమాదం ఉంటుంది. కక్ష సాధించే ధోరణిలో విమర్శ ఉండరాదు. విమర్శించిన వారిపై ద్వేషం పెంచుకోవడమూ మంచిదికాదు. విమర్శ - ఆత్మ విమర్శ ఎజెండా అంటేనే కొందరికి భయం. సమావేశాలకు సకాలంలో రాకపోవుట, నిర్ణయాలను అమలు పర్చకపోవుట, గాలి తిరుగుడు, ఆర్థిక అరాచకం, పత్రికలు, పుస్తకాలు చదవకపోవట మొదలైన అంశాలన్నీ చర్చకు రాగలవు. ఈ చర్చలలో మొదట తమ బలహీనతలను చెప్పి ఇతరుల లోపాలను ఎత్తిచూపాలి. ఈ విధమైన చర్చలు పార్టీ నిర్మాణాన్ని చక్కదిద్ది కదలికకు తోడ్పడతాయి. ఈ విశాల దృష్టితోనే ఈ చర్చలు జరగాలి. ఇలాంటి సందర్భాలలో చర్చలు ఓపికగా నిర్వహించాలి. కేకలు, అరుపులతో చిన్నపాటి అంతర్యుద్ధంలాగా తయారవకూడదు. కమిటీల, వ్యక్తుల లోపాలను సరిదిద్ది ఉద్యమానికి పదును పెట్టడానికి ఇవి తోడ్పడాలి. ఈ చర్చల లక్ష్యం కొందరిని పార్టీనుంచి తొలగించుటకు తోడ్పడరాదు. ఈ వజ్రాయుధంతో పార్టీలో అన్యవర్గ లక్షణాలు, అలవాట్లు ప్రవేశించకుండా చూడాలి. త్రాగుట, పేకాట, వ్యభిచారం మొదలైన సాంఘిక దురలవాట్లను దరికి చేరనీయరాదు. వీటికి వ్యతిరేకంగా రాజీలేని పోరాటం చేయాలి. ఈ అలవాట్లు అంత తేలికగా వదిలేవికావు. వీటిపై నిరంతరం పోరాటం సాగించాలి.

హోల్ టైమర్లు - ప్రజాసంఘాలు

పార్టీ యంత్రాంగాన్ని నడిపించుటకు హోల్ టైమర్లు ఎంతైనా అవసరముంది. హోల్ టైమర్లుగా రావడం అంటే త్యాగాలకు, కష్టనష్టాలకు సిద్ధపడి రావడమే. పాతరోజుల్లో పార్టీలో వేతనాలపై పనిచేసే హోల్ టైమరు అవసరం లేదని (ఆర్థికంగా పార్టీ భరించలేదనే నెపంతో) ఒక ధోరణి వచ్చింది. దాని ఫలితంగా కొన్ని జిల్లాలలో పేద వర్గాలనుండి వచ్చిన కార్యకర్తలు, స్థాయిగలవారు సైతం స్వంత వృత్తులు చూసుకున్నారు. క్రమంగా ఈ తప్పుడు ధోరణిని ఓడించడమైనది. కాని దీనివల్ల మంచి కార్యకర్తలను కొందరిని దూరం చేసుకున్నాము. హోల్‌టైమర్లకు, పార్ట్ టైమ్ పనిచేసే కార్యకర్తల మధ్య భౌతికంగానే కొన్ని తేడాలున్నాయి. ఆ మేరకు వారి ఆలోచనలలోనూ, పనిలోనూ తేడాలు తరచూ వ్యక్తం అవుతుంటాయి. ఈ తేడాలను వాస్తవికంగా అర్థంచేసుకొని వీటినుండి అధిగమించాలి. కానీ ఈ విషయంలో తరచూ తప్పుడు ధోరణులు వ్యక్తమవుతున్నాయి. కొన్ని ప్రాంతాలలో పనులన్నీ హోల్ టైమర్లు చేయాలనే ధోరణి ఉంది. ఇక్కడ సభ్యులు తమ విధులను, బాధ్యతలను విస్మరిస్తున్నారు. మరికొన్ని చోట్ల హోల్‌టైమర్లను గుమస్తాలుగా చూసే ధోరణి ఉంది. "పార్టీ జీతభత్యాలు ఇస్తున్నది గనుక చాకిరంతా వారే చేయాలనేది" వారి భావం. ఈ ధోరణిని కూడా ఖండించాలి. కొన్నిచోట్ల హోల్‌టైమర్లు తాము పార్టీకి క్రియాశీల కార్యకర్తలుగా పనిచేయడంగాక ఉద్యోగస్తుల్లాగా డ్యూటీచేసే మనస్తత్వం, యాంత్రికంగా పనిచేసే ధోరణికి గురవుతున్నారు. ఇదికూడా నష్టకరమైనదే. దానినుండి బయటపడాలి. అలాగే హోల్‌టైమర్లు సర్వస్వం తమవల్లనే మొత్తం అంతా జరుగుతోంది, తమదే ఆధిపత్యం అని భావించి పార్ట్‌టైం కార్యకర్తలను నిర్లక్ష్యం చేయడం, న్యూన్యతకి గురిచేయడం జరుగుతుంది. ఇది సరైనది కాదు. అలాగే హోల్ టైమ్ కార్యకర్తలు సర్వస్వం తెగించి పనిచేస్తున్నారు. కాబట్టి వారిని విమర్శించే అర్హత తమకు లేదనే భావంతో స్పష్టంగా తప్పని తెలిసినా విమర్శించకుండా ఉండే ధోరణి పార్ట్‌టైం కార్యకర్తలలో ఉంటుంది. ఇదీ సరైనది కాదు. హోల్ టైమరైనా, పార్ట్ టైమరైనా ఎవరైనా సరే తప్పులు చేయకూడదు. తప్పులు చేస్తే విమర్శలకు అతీతులమని అనుకోవడంగానీ, అతీతులమని భావించడంగానీ సరికాదు. తప్పులు ఎప్పుడు, ఎక్కడ కనిపించినా స్నేహపూర్వకంగా ఎత్తిచూపడం ప్రతి ఒక్కరి విధి. ప్రతి హోల్ టైం, పార్ట్ టైం కార్యకర్త స్పష్టమైన బాధ్యతలు కలిగి ఉండాలి. నిత్యం తమ బాధ్యతల నిర్వహణను సమీక్షించుకొంటూ ఉండాలి. వ్యక్తిగతంగానూ, సమిష్టిగానూ కమిటీలలో సమీక్షించుకొంటూ ఉండాలి. ఎదుగు బొదుగూ లేకుండా ఉండరాదు. బలమైన ప్రజా ఉద్యమాల ద్వారానే ఉత్తమ కార్యకర్తలు లభ్యం కాగలరు. ఇతర వనరుల నుండి కూడా కార్యకర్తలు లభ్యమైనా తిరిగి వారిని ప్రజా ఉద్యమాలలో పరీక్షకు గురిచేయడం ద్వారానే ఉత్తమ కార్యకర్తలుగా అభివృద్ధి చేసుకోగలుగుతాం.

పార్టీ కమిటీలకు కేడరు పాలసీని అనుసరించాలి. తమ తమ కమిటీ ఆధ్వర్యంలో గల కార్యకర్తల గురించి స్పష్టమైన అంచనా ఉండాలి. వారి సమస్త విషయాలను సమగ్రంగా అర్థంచేసుకోవాలి. వారి పాజిటివ్, నెగిటివ్ అంశాలను విశ్లేషించి వారిని అభివృద్ధి పరచడానికి ఒక ప్లాను ప్రకారం కృషిచేయాలి. కార్యకర్తలకు వెంటనే బాధ్యతల నివ్వడం, చెకప్ చేయడం, ప్రమోటు చేయడం, అంతా ఒక ప్లాను, విధానం ప్రకారం చేయాలి. ప్రతీ కార్యకర్త వ్యక్తిగత సమస్యలను, కుటుంబ సంబంధాలను, తదితర అంశాలను అర్థంచేసుకొని వారికి తగిన విధంగా సూచనలు, సలహాలు ఇవ్వాలి. కార్యకర్తలకు, నాయకత్వానికి మధ్య అన్ని స్థాయిల్లో ప్రజాస్వామ్యయుతమైన, స్నేహపూరితమైన, స్వేచ్ఛాయుతమైన సంబంధాలను అభివృద్ధి చేసుకోవాలి. ఎవరి బాధ్యతలను, కర్తవ్యాలను వారంతట వారు గుర్తించి అమలుచేసే చైతన్యం కలిగించాలి. అధికారి గుమాస్తాల మధ్య సంబంధంలాగా ఎట్టి పరిస్థితులలోనూ ఉండరాదు. ఏ స్థాయిలోనైనా పెత్తందారీతనంగానీ, అతి స్వేచ్ఛా ధోరణిగానీ. అరాచకంగానీ తలెత్తకుండ జాగ్రత్తపడాలి.

పార్టీ సభ్యత్వం - శాఖల పని విధానం

ప్రజా ఉద్యమాలలోను, పార్టీ కార్యక్రమాలలోను, చురుకైన పాత్ర వహిస్తున్న వారినే పార్టీ సభ్యత్వ విషయంలో ఆలోచిస్తాము. ఇద్దరు పార్టీ సభ్యులు సిఫార్సు చేస్తేనే ఒకరిని పార్టీ లోనికి అంగీకరిస్తాము. ఆ ప్రాంతపు పార్టీ శాఖ, పై కమిటీ వారిని ఆమోదించాలి. అప్పుడైనా వారికి కాండిడేటు సభ్యత్వమిచ్చి అన్నీ బాగుంటే 6 నెలల అనంతరం నిండు సభ్యత్వం ఇవ్వాలి. పార్టీలో చేర్చుకొనే సమయంలో పార్టీ ప్రమాణం చేయించాలి. ఆ ప్రమాణం మన పార్టీ నిబంధనావళిలో ఉంది. అలాగే చేరబోయే పార్టీ సభ్యునికి అతడు ఎంత తక్కువస్థాయిలోని వాడైనా పార్టీ విధానంలోని ముఖ్యమైన అంశాలను వివరించాలి. స్థాయి కలవారైతే మన పార్టీ ప్రాథమిక డాక్యుమెంట్లు ఇచ్చి చదివించాలి. వాటిని వివరించాలి. సంవత్సరానికి ఒకసారి పార్టీ సభ్యత్వ రుసుం చెల్లించాలి. ఆదాయాన్నిబట్టి లెవీ చెల్లించాలి. ఆ సంవత్సరంలో ప్రతీ పార్టీ సభ్యుడూ, కార్యకర్తా తన సంవత్సర కార్యకలాపాలను సమీక్షించుకోవాలి. తనలోని పాజిటివ్, నెగిటివ్ అంశాలను సమీక్షించుకొని నెగిటివ్ అంశాలను తొలగించుకొని అభివృద్ధి కావడానికి కృషిచేయాలి. ఆయా స్థాయిలలోని కమిటీలు వారు సమీక్షించుకొనడానికి తోడ్పడాలి.

పార్టీలో పార్టీ శాఖ ముఖ్యమైనది. శాఖల సమావేశాలు రెగ్యులర్‌గా జరపాలి. పార్టీ కార్యక్రమాలను చర్చించి, తమ పరిధిలో వాటి అమలు గురించి నిర్ణయాలు చేయాలి. పార్టీ సాహిత్యం, పత్రికలు రెగ్యులర్‌గా పార్టీ శాఖలు సమిష్టిగాగాని, వ్యక్తిగతంగా కానీ చదివించాలి. చర్చలు నిర్వహించాలి. పార్టీ శాఖలు ఎంత చైతన్యవంతంగా, నిర్మాణయుతంగా ఉంటే పార్టీ అంత పటిష్టంగా బలంగా ఉంటుంది. ఈ విషయంలో మనపార్టీ చాలా వెనుకబడి ఉంది.

పార్టీ నిర్మాణంలో గత అనుభవాలను ప్రస్తుతం ఉన్న కొన్ని ధోరణులను ప్రస్తావించాము. కానీ మన పార్టీలో త్యాగం, చిత్తశుద్ధి, కష్టించి పనిచేసే మంచి లక్షణాలు గలవారు అత్యధికంగా ఉన్నారు. కార్యదీక్షగల మంచి కేడరు ఉన్నది. మన పార్టీ అనుసరించే రాజకీయ, సిద్ధాంత విధానం రోజురోజుకీ అనుకూలమైన ఫలితాలను సాధించుతోంది. మన పార్టీ విధానాలపై పార్టీ శ్రేణలలో మరింత విశ్వాసం పెరుగుతోంది. పార్టీయేతర శ్రేణులలోను, ప్రజలలోను మన పార్టీ విధానాల యెడల ఆసక్తి పెరగుతుంది. ఇది మంచి అనుకూలమైన అంశం. రాజకీయ పంథాయే పార్టీ భవిష్యత్‌ను నిర్ణయించుతుంది. అయితే సరైన రాజకీయ పంథా ఒకటే సరిపోదు. దానిని సరిగా, సక్రమంగా అమలుపరిచే పటిష్టమైన పార్టీ యంత్రాంగం తప్పనిసరిగా ఉండాలి. అట్టి పటిష్టమైన, బలమైన పార్టీ నిర్మాణంకోసం ధృడంగా కృషిసాగిద్దాం.

[illegible]లో కామ్రేడ్ మాదాల నారాయణస్వామి సంతాపసభ



మూడు విప్లవాల సారథి, మూడు తరాల వారధి, కమ్యూనిస్టు ఉద్యమంలో ఎగిసిన కెరటం, విప్లవోద్యమం పెద్దదిక్కు ఆదర్శాలకు. కమ్యూనిస్టు విలువలకు చిరునామా సి.పి.ఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కేంద్రకమిటీ నాయకులు కామ్రేడ్ మాదాల నారాయణస్వామి మరణం పీడిత ప్రజా ఉద్యమాలకు తీరనిలోటు అని సి.పి.ఐ(ఎం-ఎల్)న్యూడెమోక్రసీ కేంద్రకమిటీ నాయకులు కామ్రేడ్ సాదినేని వెంకటేశ్వరరావు అన్నారు. 2013 డిశంబరు 23 తేదిన ఒంగోలు సి.వి.యన్. రీడింగ్‌రూం ఆవరణలో జరిగిన బహిరంగసభలో ఆయన మాట్లాడారు. ఎక్కడో మారుమూల గ్రామంలో పుట్టిన కామ్రేడ్ యం.యన్.యస్. ఆనాటి రోజుల్లో ఉన్నత చదువుల కోసం బెనారస్ యూనివర్సిటీ వెళ్ళి మార్క్సిజం ప్రభావంతో తన జీవితాన్ని పేద ప్రజల విముక్తికోసం అంకితం చేసిన యోధుడు అని కొనియాడారు. 80 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ జీవితంలో అనేక సార్లు జైలుజీవితం, నిర్బంధాన్ని చవిచూడటమే కాకుండా ఉద్యమ నిర్మాణం కోసం రహస్య జీవితానికి వెళ్ళాడని ప్రజలతో మమేకమయిన ఆయన జీవితం నేటి తరాలకు ఆదర్శం కావాలన్నారు. 1937లో ప్రకాశం జిల్లా కొత్తపట్నంలో జరిగిన ప్రత్యేక ప్రాముఖ్యత కలిగిన రాజకీయ పాఠశాలకు విద్యార్థిగా హాజరయ్యారని అన్నారు.

కామ్రేడ్ మాదాల నారాయణ స్వామి రహస్యజీవితంలో ఉన్నా. జైలులో వున్నా పేదలకు భూమి, దళితులకు భూమి, ఆదివాసీలకు భూమి కావాలని పరితపించాడని, ఈ దేశంలో భూమి సమస్య పరిష్కారం కానిదే పేదలకుఆత్మగౌరవం దక్కే సమస్యేలేదని దానికోసం అహర్నిశలు పోరాడిన పీడిత పక్షపాతి అన్నారు.

సమావేశాల సందర్భంగా సమయం పాటించడం గాని, చర్చల్లో చివరివరకు ఉత్సాహంగా పాల్గొనడం గాని కామ్రేడ్ యం.యన్.యస్.గారినుండి నేర్చుకోవాలని అన్నారు. ఆయన నడవగలిగిన చివరి రోజుల వరకు ఎన్ని యిబ్బందులున్నా సమావేశాలకు పట్టుదలగా హాజరై మా అందరికి స్ఫూర్తిని నింపాడని ఆయనకు కేంద్రకమిటీ తరుపున, రాష్ట్ర కమిటీ తరుపున విప్లవజోహార్లర్పించారు.

కమ్యూనిస్టు ఉద్యమంలో వచ్చిన చీలికల్లో సి.పి.ఐ నుండి సి.పి.యం. వైపుకు, 1968లో సి.పి.యం. నుండి విప్లవ కమ్యూనిస్టు పార్టీ వైపుకి వచ్చి బాధ్యతలు నెరవేర్చారని అన్నారు. 1973 నుండి 2013 వరకు రాష్ట్ర బాధ్యతల్లోనూ, 1992, 1996, 2004 వరకు కేంద్రకమిటీలోనూ, పోలిట్‌బ్యూరోలోనూ ఉండి తన బాధ్యతలను నెరవేర్చాడని అన్నారు. 20 సంవత్సరాలు రైతుకూలీ సంఘానికి రాష్ట్ర అధ్యక్షుడుగా బాధ్యతలు నెరవేర్చాడని, దేశవ్యాపితంగా ఉండే రైతు, కూలీ సంఘాల్ని సమన్వయం చేసి అఖిల భారత రైతు సంఘాల సమన్వయ కమిటీని ఏర్పాటు చేసి దానికి కన్వీనర్‌గా పనిచేసారని ఆయన సేవలను గుర్తు చేసారు. 2000 సంవత్సరంలో రాజమండ్రిలో జరిగిన అఖిల భారత రైతు కూలీ సంఘం వ్యవస్థావక మహాసభల్లో జాతీయ అధ్యక్షుడుగా పనిచేసారని అన్నారు. 1969లో కామ్రేడ్స్ డి.వి, టి.యన్.లతో పాటు మద్రాసు అరెస్టు అయ్యి జైలులో సమయం వృధా చేయకుండా వెలుగు వెల్లువ అనే చైనా నవలను అనువదించి తెలుగు ప్రజలకు అందించాడని అన్నారు. తన జీవిత చరమాంకం వరకు విప్లవ రాజకీయాలకొరకు దృఢంగా నిలిచాడని రివిజనిజానికి వ్యతిరేకంగా పోరాడారని. చివరి వరకు పేదలు. దళితుల అభ్యున్నతి గురించి అహరహరం కృషిచేసిన కామ్రేడ్ మాదాల నారాయణస్వామికి కేంద్రకమిటీ తరుపున విప్లవజోహార్లు అర్పిస్తున్నానని అన్నారు. కామ్రేడ్ నారాయణస్వామి ప్రయాణంలో ఆయన జీవిత సహచరి సులోచనమ్మ కృషిని ప్రత్యేకంగా గుర్తుచేసి వారి కుటుంబానికి పార్టీ తరుపున సంతాపాన్ని తెలియజేసారు.

సి.పి.ఐ రాష్ట్ర నాయకులు నల్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణా పోరాట కాలంలో ఆంధ్రరాష్ట్రంలో కమ్యూనిస్టు జండాలు ఎగరని పల్లె లేదంటే అతిశయోక్తి కాదన్నారు. మాదాల నారాయణస్వామితో పాటు అనేక మంది నాయకులు రహస్యజీవితం గడుపుతూ కొత్తపల్లి. కరవది, గుండాయపాలె, కొత్తపట్నం, ఆలకూరపాడు. కారుమంచి. పొందూరు, మద్దులూరు అనేక గ్రామాలు కాలినడకనే తిరుగుతూ పేదలను ముఖ్యంగా దళితులను కూడగట్టడంలో ప్రముఖపాత్ర నిర్వహించారని అన్నారు. ఆయన ఎన్నికల్లో నిలబడితే ప్రచారంలో పాల్గొన్న వ్యక్తులు ఎంతో మంది వున్నారని అన్నారు. దళితులకు భూమి కావాలని బంజరుపోరాటాలు, కూలీ పెంచాలని పిచ్చిమానికలతో కాకుండా మంచి మానికలతో కూలీ గింజలు యివ్వాలని ఆనాటి కమ్యూనిస్టుపార్టీ ఆదర్శవంతమైన కృషి చేసిందని ఆనాటి రోజులను గుర్తు చేసారు. కమ్యూనిస్టు పార్టీ అంటే నారాయణస్వామి, నారాయణస్వామి అంటే కమ్యూనిస్టుపార్టీగా ఆ రోజుల్లో ప్రజలు గుర్తించిన ఎదురులేని నాయకుడిగా గుర్తింపు పొందారని ఆయన పట్టుదల, కృషిని మనందరం అలవర్చుకోవాలన్నారు. పార్టీ చీలికల వలన ఎంతో నష్టం వచ్చిందని తన ఆవేదన వ్యక్తం చేసారు. ఇవ్వాళ అనేక గ్రూపులుగా, పార్టీలుగా వ్యక్తులుగా వున్నా కమ్యూనిస్టులందరూ ప్రజాసమస్యలపై ఐక్యంగా కృషిచేయాలని విజ్ఞప్తిచేసారు.

సి.పి.యం. జిల్లా కార్యదర్శి కామ్రేడ్ జాలా అంజయ్య మాట్లాడుతూ ఒంగోలు ఎం.ఎల్.ఏగా, యం.పి.గా గెలుపొందినా వారు ప్రజల్లో జీవించిన విషయాన్ని మనం మరువకూడదన్నారు. నారాయణస్వామి లాంటి పీడిత ప్రజల పక్షపాతి కమ్యూనిస్టు విలువల్ని చివరిదాకా సమున్నతంగా నిలిపిన ఆ యోధులకు మార్క్సిస్టుపార్టీ తరుపున జోహార్లు చెబుతున్నామన్నారు.

విరసం నేత కామ్రేడ్ జి.కళ్యాణరావు మాట్లాడుతూ కామ్రేడ్ మాదాల నారాయణస్వామి గారితో ఆలకూరపాడుతో వున్న అనుబంధాన్ని, పోరాటాల్ని గుర్తుచేసుకున్నారు. పుచ్చలపల్లి సుందరయ్య, మాకినేని బసవపున్నయ్య, మాదాల నారాయణస్వామి లాంటి అనేక మంది అగ్రనాయకులు తమ గ్రామంతో వున్న పోరాట సంబంధాల్ని వివరించారు. వారి ప్రేరణతో నేటికి విప్లవపతాకాన్ని ఆగ్రామం నిలుపుతుందని కామ్రేడ్ మాదాల నారాయణస్వామికి విప్లవజోహార్లర్పించారు.

సి.పి.ఐ(ఎం-ఎల్) నాయకులు కామ్రేడ్ డి.వి.యన్.స్వామి మాట్లాడుతూ కామ్రేడ్ మాదాల నారాయణస్వామి అనాడు పీడిత ప్రజల ఉద్యమాలను నిర్మించినందువలనే కమ్యూనిస్టుపార్టీ విజయం సాధించిందని నేడు చీలికలు అయినందున ముందుకు వస్తున్న ఉద్యమాలకు నాయకత్వం వహించేలేని దుస్థితి ఏర్పడుతుందని అన్నారు. చీలికలు సమీక్షించుకొని ఐక్యం కాని పక్షంలో చరిత్ర మనల్ని క్షమించదని అన్నారు.

ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర నాయకులు బి.రమాసుందరి మాట్లాడుతూ నారాయణస్వామి లాంటి వ్యక్తులు పీడిత ప్రజల విముక్తి ధ్యేయంగా అంతిమశ్వాస వరకు బ్రతికారని నేటి తరం వారిని ఆదర్శంగా తీసుకొని పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా సులోచనమ్మ కృషిని కూడా వివరించారు. ఈ సభలో మాజీ పంగులూరు జడ్.పి.టి.సి. కర్రి సుబ్బారావు. రిటైర్డు సబ్‌కలెక్టరు పంషీర్ అహమ్మద్ తదితరులు మాట్లాడారు.

ఈ సభలో "కామ్రేడ్ మాదాల నారాయణస్వామి రచనలు, ప్రసంగాలు" అనే పుస్తకాన్ని సీనియర్ కమ్యూనిస్టు నాయకులు, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ తొండెపు బుచ్చయ్య కామ్రేడ్ మాదాల నారాయణస్వామి ఫోటో కాలెండర్‌ను పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ పి.మస్తాన్‌ఖాన్ ఆవిష్కరించారు. సభ ప్రారంభానికి ముందుగా కామ్రేడ్ మాదాల నారాయణస్వామి చిత్రపటానికి కేంద్రకమిటీ తరుపున సాధినేని వెంకటేశ్వరరావు పూలదండవేసి విప్లవ జోహార్లర్పించారు. అనంతరం కామ్రేడ్ మాదాల నారాయణస్వామి తమ్ముడు మాదాల బ్రహ్మయ్య, మనుమడు మాదాల రఘు, నారాయణస్వామి కోడలు ప్రమీల వేదిక మీద వున్న పెద్దలు పూలతో యం.యన్.యస్.గారికి నివాళులు అర్పించారు. ఈ సభకు సి.పి.ఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కా॥ చిట్టిపాటి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు.

సభ ప్రారంభానికి ముందు అమరుల త్యాగాలను కొనియాడుతూ అమరులకు జోహార్లు అర్పిస్తూ అరుణోదయ కళాకారులు స్థూపం దగ్గర చేసిన నృత్యం, అభినయం ప్రజలను కంటతడి పెట్టించింది.

ఈ సభకు ముందుగా రైల్వే స్టేషన్ నుండి కొత్తపట్నం బస్టాండ్, ట్రంకురోడ్, ఎనుగు చెట్టుమీదుగా భారీ ప్రదర్శన నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కార్యాలయాన్ని కామ్రేడ్ మాదాల నారాయణస్వామి స్మారక భవన్‌గా మార్చినట్టు పార్టీ జిల్లా కార్యదర్శి కా॥ చిట్టిపాటి వెంకటేశ్వర్లు ప్రకటించారు.



KLVA 102 m321

కామ్రేడ్ ఎం.ఎన్.ఎస్ ... నీ ఆశయాన్ని తప్పక సాధిస్తాం!

హైదరాబాద్ సంతాపసభలో వక్తల ప్రతిజ్ఞ

ఆదర్శ కమ్యూనిస్టు, మాజీ పార్లమెంటు సభ్యులు, సి.పి.ఐ. (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ శాశ్వత సభ్యులు కామ్రేడ్ మాదాల నారాయణస్వామి సంతాప సభ సి.పి.ఐ. (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య కళానిలయంలో డిసెంబర్ 22న మ॥ 2 గంటకు జరిగింది. ఈ సభ సి.పి.ఐ. (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ కె. గోవర్ధన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కామ్రేడ్ గోవర్ధన్ మాట్లాడుతూ 99 సంవత్సరాలు పూర్తి చేసుకోబోతున్న సమయంలోనే కామ్రేడ్ ఎం.ఎన్.ఎస్.గారు మన నుండి దూరమయ్యారనీ, నిండైన జీవితాన్ని కామ్రేడ్ ఎం.ఎన్.ఎస్.గారు గడిపారనీ, పీడిత, తాడిత పేద ప్రజల కోసం నిరంతరం ఆయన పోరు సలిపారన్నారు. భారత విప్లవోద్యమంలో కీలకమైన వ్యవసాయిక విప్లవానికి భూమి సమస్యే ప్రధాన అంశంగా ఆయన ఉద్యమించారన్నారు. కామ్రేడ్ ఎం.ఎన్.ఎస్. గారి జీవితాన్ని అధ్యయనం చేస్తే భారత విప్లవోద్యమంలోని మూడు తరాల ఉద్యమ చరిత్రను తెలుసుకోవచ్చని ఆయన ఈ సందర్భంగా కొనియాడారు. సంతాప సభ ప్రారంభానికి ముందు కామ్రేడ్ ఎం.ఎన్.ఎస్. గారి చిత్రపటానికి ప్రొఫెసర్ కె.ఆర్. చౌదరిగారు పూలమాలవేసి నివాళులు అర్పించగా, సభికులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం అరుణోదయ కళాకారులు కామ్రేడ్ ఎం.ఎన్.ఎస్. గారిని స్మరిస్తూ గానం చేశారు.

సంతాప సభలో సి.పి.ఐ. (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు ఎస్. వెంకటేశ్వరరావు, ప్రొ॥ కె.ఆర్. చౌదరి, ప్రముఖ పత్రికా సంపాదకులు కా॥ సతీష్ చందర్, సి.పి.ఐ. (ఎం-ఎల్) జనశక్తి రాష్ట్ర నాయకులు కామ్రేడ్ అమర్, కామ్రేడ్ ఎం.ఎన్.ఎస్. గారి కుమారుడు మాదాల విద్యాసాగర్, జనశక్తి సీనియరు నాయకులు కామ్రేడ్ కా॥ బంద్రు నర్సింహులు, ఇఫ్టూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కా॥ పాష, పీడీయస్‌యు రాష్ట్ర మాజీ అధ్యక్షులు కా॥ ఎం.శ్రీనివాస్, పిడియస్‌యు రాష్ట్ర అధ్యక్షులు కా॥ ఎం. రామకృష్ణ, ఎన్.జి. రంగా యూనివర్శిటీ నుండి బండ్లమూడి సుబ్బారావు, పనిహక్కు వేదిక నాయకులు కృష్ణమూర్తి పాల్గొని ప్రసంగించారు.

నిజమైన విప్లవకారుడు కామ్రేడ్ ఎం.ఎన్.ఎస్.

– ప్రొ॥ కె.ఆర్. చౌదరి ఉద్ఘాటన

1968లో కొల్లా వెంకయ్యగారితో కామ్రేడ్ ఎం.ఎన్.ఎస్‌గారు వుండగా తొలి పరిచయం అయ్యిందనీ, ప్రజలకోసం పనిచేసే విప్లవకారులు, నిజమైన దేశభక్తులని చెప్పేవారనీ, కొంత మంది ప్రజలకు దూరంగా వుండి మేధావులుగా చలామణి అవుతున్నారనీ, నిత్యం ప్రజలనంటి పెట్టుకుని పేదల అభ్యున్నతికి పాటుపడేవారే నిజమైన మేధావులని ఎమ్మెన్నెస్‌గారు తెలిపేవారన్నారు. ఎం.ఎన్.ఎస్‌గారు బెనారస్‌లో చదువుతుండగానే విద్యార్థినాయకుడిగా ఎదిగి, 1939లోనే విప్లవ కమ్యూనిస్టు నాయకుడయ్యారన్నారు. ఆయన ఎల్లప్పుడూ పడక కుర్చీ రాజకీయాలను ఈసడించేవారనీ, ఆయన ఎమ్మెల్యే, ఎంపీ పదవుల్లో వుండి కూడా ప్రజలకు న్యాయం చేయలేకపోతున్నానని అనేవారనీ, సి.పి.ఐ, సి.పి.ఎంల రివిజనిస్టు రాజకీయాలను ఎల్లప్పుడూ వ్యతిరేకించేవారనీ చెప్పారు. ఆయన బెనారస్‌లో చదివే రోజుల్లో బ్రిటీష్‌వారు నానా హింసలకు గురిచేశారనీ, బ్రిటీష్‌వారు దేశాన్ని విడిచి పోయినప్పటికీ నల్లదొరల దోపిడీ పాలనమాత్రం అంతం కాలేదని ఆవేదన చెందేవారన్నారు. అమెరికన్ సామ్రాజ్యవాదం, వర్ధమాన దేశాలను, ఇరాక్, ఇరాన్, అఫ్ఘనిస్తాన్ లాంటి దేశాలపై కత్తిగట్టి కాలుదువ్వడాన్ని ఆయన వ్యతిరేకించేవారన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కుఅనీ, నెహ్రూ సోషలిజం ఒక నాటకమనీ ఆయన ఎద్దేవా చేసేవారన్నారు. భారత చైనా మిత్రమండలి ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా ఇచ్చారనీ విలువలు లేనిచోట తాను ఉండలేనని ఎలుగెత్తి చాటిన విప్లవ ధీశాలి కామ్రేడ్ ఎమ్మెన్నెస్‌గారన్నారు. విప్లవకారులను ఎంతోమందిని ఎమర్జెన్సీలో పొట్టనబెట్టుకున్నా ఆయన వెనుకడుగు వేయలేదన్నారు. భారత విప్లవోద్యమంలో జరిగిన చీలికలన్నింటిలో ఆయన ఒక వారధిఅనీ, ప్రతి చీలికలో రివిజనిజాన్ని, అవకాశవాదాన్ని తుత్తునియలు చేశారనీ, నిజమైన విప్లవకారుడిగా నిలిచారని ఆయన ఈ సందర్భంగా ఎం.ఎన్.ఎస్.గారిని కొనియాడారు.

పొద్దు పొడుపు సూర్యుడు కామ్రేడ్ మాదాల నారాయణస్వామి

– కామ్రేడ్ సాధినేని వెంకటేశ్వరరావు

సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీనాయకులు కామ్రేడ్ సాధినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భారత విప్లవకారులు ఒక పెద్ద దిక్కును కోల్పోయారనీ, భారత విప్లవోద్యమంలో వేరూనుకుని వున్న రివిజనిజాన్ని ఆయన ఎల్లప్పుడూ వ్యతిరేకించారనీ, సి.పి.ఐ., సి.పి.ఎం.లు ఇతర పార్టీలు అనుసరిస్తున్న విధానాలను కూలంకుశంగా విశదీకరించేవారనీ అన్నారు. కామ్రేడ్స్ టి.ఎన్, డి.వి., సి.పి., ఎన్.ఆర్, పి.ఆర్.లతో ఆయనకున్న సంబంధాలు దగ్గరనుండి చూసేవాడిననీ, విప్లవకారులను, వారి జీవితాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించేవారనీ, ప్రజల తలలో నాలికలా, నీటిలో చేపలా విప్లవకారుడు వుండాలని కామ్రేడ్ ఎం.ఎన్.ఎస్.గారు చెప్పేవారన్నారు. నేను 1989లో ఇల్లందులో అరెస్టయి జైలులో వుండగా కామ్రేడ్ ఎమ్మెన్నెస్‌గారు కన్నభిరన్, బాలగోపాల్, హరగోపాల్ వంటి ఉద్దండులతో కలిసి 6 బృందాలను తీసుకుని వచ్చి రాజ్య హింసపై ఎమ్మెన్నెస్‌గారు అలుపెరుగని పోరు చేశారు. రైతుకూలీలకు రేట్లు తెంపారనీ, పాలేర్లకు జీతాలు పెంచారని, భూములు పంచారనీ, దొరలకు, భూస్వాములకు వ్యతిరేకంగా నినదించారనీ, ఉద్యమాన్ని ముందకు తీసుకుపోయారని, ఎ.పి. రైతు-కూలీ సంఘానికి 20 సంవత్సరాలు అధ్యక్షునిగా కొనసాగారని, ఉద్యమాలకు మార్గదర్శకత్వం వహించారని, సన్నకారు, చిన్నకారు, కౌలు రైతులకు మద్దతుగా పోరు చేశారనీ, రాజమండ్రిలో జరిగిన అఖిల భారత రైతు కూలీ సంఘం (ఎఐకెఎంఎస్)కు జాతీయ అధ్యక్షులుగా ఎన్నికయ్యారనీ ఆయన చేసిన సేవలను ప్రతి ఒక్క విప్లవకార్యకర్త అధ్యయనం చేయాలన్నారు. ఆయన స్ఫూర్తిని భుజానికెత్తుకుని ముందుకు సాగడమే ఆయనకు మనం అర్పించే నిజమైన నివాళి అని ఉద్వేగంతో తెలిపారు.

భారత ఒమర్ ముఖ్తార్ కామ్రేడ్ ఎమ్మెన్నెస్

– సతీష్ చందర్

తాను నమ్మిన విప్లవ సిద్ధాంతానికి తన జీవితాంతం కట్టుబడి పనిచేసిన ధీశాలనీ, పీడిత ప్రజల పక్షాన్నే తుదకంటా పోరుచేశారనీ, 99 ఏండ్ల వయస్సులో కూడా నవ యువకుని వలె మాట్లాడేవారనీ, వయస్సు మళ్లిన సమయంలో వృద్ధాప్యంలో చిన్నప్పటి విషయాలు గుర్తుండడం సహజమనీ, అయితే దానికి భిన్నంగా కామ్రేడ్ ఎమ్మెన్నెస్‌గారిని మనం పరిశీలిస్తే నిత్యం ఆయనలో కొత్తదనం కనిపిస్తుంటుందనీ ప్రముఖ సంపాదకులు కా॥ యం. సతీష్ చందర్ అన్నారు. తాజా రాజకీయాలు నిత్యం పరిశీలిస్తుండేవారనీ, విప్లవోద్యమంలో అన్నలు, అక్కలు వుంటారు గానీ తాతలు వుండరనీ మనకు ఒక తాత వున్నారనీ ఆయనే కానూరి గారనీ, అయితే ఇక్కడ ఎమ్మెన్నెస్‌గారు మనకు తాత కాదనే విషయాన్ని గుర్తు చేసుకోవాలని చమత్కరిస్తూ ఆయన ఒక విషయాన్ని ఈ సందర్భంగా తెలిపారు. ఇటాలియన్ పాలకులకు వ్యతిరేకంగా వృద్ధాప్యంలో గెరిల్లా పోరుచేసిన ఒమర్ ముఖ్తార్ గుర్తుకు వస్తున్నారనీ, కామ్రేడ్ ఎమ్మెన్నెస్‌గారి నిండైన జీవితాన్ని పరిశోధించి ఒక గ్రంథం తయారు చేస్తే అది భారత విప్లవోద్యమ నిఘంటువుగా తెరకెక్కుతుందనీ, దానిని ఈ సభా నిర్వాహకులు పరిపూర్తి చేస్తే చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడుతుందని సతీష్ చందర్‌గారు తెలిపారు.

ఎత్తిపట్టిన ఎర్రజెండా కామ్రేడ్ ఎమ్మెన్నెస్

– జనశక్తి అమర్ స్పష్టీకరణ

మాదాల గారి సహచరులు, అనుచరులు ఎన్‌కౌంటర్‌లో బలైపోయినప్పటికీ తాను వెనకడుగు వేయలేదనీ, విప్లవోద్యమంలో తలెత్తుతున్న రివిజనిస్టు పోకడలను వ్యతిరేకించేవారనీ, పేదలకు భూమి దక్కాలని నిరంతరం పోరు చేశారనీ, భారత విప్లవోద్యమంలో కామ్రేడ్ ఎం.ఎన్.ఎస్‌గారిది ప్రత్యేకమైన పాత్ర అని సి.పి.ఐ (ఎం-ఎల్) జనశక్తి రాష్ట్ర నాయకులు కా॥ అమర్ స్పష్టం చేశారు. 1983లో నేను అనారోగ్యంతో వుండగా గుంటూరులో నాకు చికిత్స చేయించారనీ, కార్యకర్తలను సొంత బిడ్డల్లా చూసుకునేవారనీ, ఆయనెప్పుడూ లెనిన్ చెప్పిన మాట అయిన "బోల్షివిక్కులకు అహంకారం కాదు ... నమ్రత అలంకారమని" తెలిపేవారనీ అన్నారు. ఆయన చూపిన పోరాట తెగువను నేటి యువత, విద్యార్థులు, కార్యకర్తలు అలవరుచుకోవాలని అన్నారు.

పీడిత ప్రజల ప్రియతమ నాయకుడు కామ్రేడ్ ఎం.ఎన్.ఎస్

– ఎస్.కె. ముక్తార్ పాష

సంతాపసభలో ఇఫ్టూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.కె. ముక్తార్ పాష మాట్లాడుతూ 99 సంవత్సరాల యుద్ధవీరుడుగా, పీడిత ప్రజల ప్రియతమ నాయకుడిగా, రైతుకూలీ సంఘం నాయకుడిగా, సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులుగా అలుపెరగకుండా పేద ప్రజల పక్షాన నిలిచిన మహానేత అనీ ఇఫ్టూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కా॥ ఎస్.కె. ముక్తార్ పాష కొనియాడారు. ప్రత్యేక తెలంగాణను ఆకాంక్షించారని, పోలవరాన్ని వ్యతిరేకించారని, ప్రభుత్వం అనుసరిస్తున్న నూతన ఆర్థిక విధానాలను, గాట్ ఒప్పందాన్ని, డబ్ల్యూటీవో సంస్కరణలను ఎండగట్టారని, చివరి శ్వాస వరకు పేదల పక్షాన నిలిచిన మహాయోధుడని ఆయన కొనియాడారు. నేటి విప్లవకారులు ఆయనను అనుసరించాలని, ఆయన చూపిన ప్రతిఘటనా పోరాటంలో పాలుపంచుకోవాలని అన్నారు. అప్పుడే కామ్రేడ్ ఎమ్మెన్నెస్‌కు మనం నిజమైన వారసులమని అన్నారు.

ఇంకా ఈ సభలో కా॥ బంద్రు నర్సింహులు, పీడీయస్‌యు రాష్ట్ర మాజీ అధ్యక్షులు కా॥ ఎం.శ్రీనివాస్, పిడియస్‌యు రాష్ట్ర అధ్యక్షులు కా॥ ఎం. రామకృష్ణ, ఎన్.జి. రంగా యూనివర్శిటీ నుండి బండ్లమూడి సుబ్బారావు, పనిహక్కు వేదిక నాయకులు పాల్గొన్నారు. దీనికి రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సభలో అరుణోదయ కామ్రేడ్స్ విమల, నిర్మల, పైలం సంతోష్, అశోక్, రమ, తారాచంద్ తదితర అరుణోదయ కామ్రేడ్స్ కా॥ ఎం.ఎన్.ఎస్.పై పాటలు పాడారు.

Published by M. Narayana Swamy, Publisher, Printer and owner from H.No. 1-9-295/11/4, 7th line, Maseedu Road, Vidyanagar, Hyderabad-44 and Printed at Navya Printers, Badam Sohna Apartments, Raj Bhavan Road, Hyderabad (A.P) Editor : M. Narayana Swamy.

మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	KLVA102M321
పుస్తకం పేరు	ప్రజాపంథా
తారీఖు	07 February 2025
ముందు అట్ట	yes
వెనుక అట్ట	yes
మొత్తం పేజీలు	13
పెద్ద సైజు పేజీలు	no
ఖాళీ పేజీలు	no
లేని పేజీలు	no
తయారు చేసినది	Priyanka
పేజీలు విడదీసినది	Priyanka
స్కాన్ చేసినది	sharmila
పరీక్ష చేసినది	amrutha
పేజీలు పరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	Good